శ్రీ

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక

విశ్వావసు

మాఘ-ఫాల్గుణములు

సంపుటము ౫౪ సంచిక ౬



దేశభాషలందుఁ దెలుఁగు లెస్స.

Journal of the Telugu Academy
KAKINADA

Vol. 54 Part 6

ఆంధ్ర సాహిత్య పరిషత్తు

వ్యవస్థాపకులు :

శ్రీ జయంతి రామయ్యగారు

ప్రతిష్ఠాపకులు :

శ్రీ శ్రీ శ్రీ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దరువారు సి. బి. ఇ., డి. లిట్, పిఠాపురము మహారాజావారు

శ్రీ శ్రీ శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు

శ్రీ శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు

ఉద్ధారకులు :

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు, జమీందారు, ఉయ్యూరు ఎస్టేటు

శ్రీ

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రి

విశ్వావసు మాఘ-ఫాల్గుణములు

సంపుటము 54 •• సంచిక

సంపాదకుఁడు : శ్రీ కుందూరి ఈశ్వరదత్తు.

విషయసూచిక

శ్రీ

శ్రీ కాళిదాస నన్నెచోడకవులు – తత్కుమారసంభవములు

విద్వాన్ ఖండవిల్లి సూర్యనారాయణశాస్త్రి.

"కుమారసంభవము" అనఁగనే కాళిదాసకవి–రాజహంసమ
మన మానసములందు కనబడుచుండును. తెలుఁగుభాషలోఁ గూ
శ్రీ నన్నెచోడకవి ♦ "కుమారసంభవ" ప్రబంధమును రచించెను. ఈ
ప్రబంధమందు "పూర్వాంధ్రము" యొక్క తీరు తెన్నులు కొన్ని
గాన నగుచుండుటేగాక యీ కవిత "జాను తెలుఁగు" పదములతో
జాలువారుచుండును.

ఈ చోడకవి జంగమ మల్లికార్జునుని దనగురువుగాఁ జేర్కొనుట
నితఁడు శైవకవియని తెలియఁగలదు. ఇతని కుమారసంభవమున
మునుముందు ముద్రించి టీకవ్రాసిన శ్రీ మానవల్లి రామకృష్ణ క
గారు ఈ చోడకవి క్రీ. శ. 940 సం.లోనున్నట్లువ్రాసిరి. మఱికొందఱ
"ఇతడు నన్నయకుఁ బిమ్మటివాడని జేర్కొనిరి. ఇతని శైలి అ
నట తిక్కన శైలి ననుసరించియుండుటచే నితఁడు తిక్కనకుఁ దర్వా
వాఁడని మఱొక వాదము లేవదీసిరి.*

ప్రస్తుతము శ్రీ కాళిదాసనన్నె చోడకవుల "కుమారసంభవము
లలో గల "కవికల్పనల" లోని యౌచిత్యమును జూపుటయ యీ
వ్యాసరచనలోని భావము.

"......అవారితసత్క వికల్పనావిశేషావహ పూర్వవృత్తముల
సానలఁదీరిన జాతిరత్నములు" కదా! ఇట్టి జాతిరత్నములే మానవ
లకు సంతోషావహములై యిహపరసాధకములగుచుండుననుట వి
విదితమే.

♦ఇతఁడు "కవిరాజశిఖామణి" అను బిరుదముకల టెంకణాదిత్యుఁడు *"చూ
కుమారసంభవవిమర్శనము"
మదరాసు విశ్వవిద్యాలయ ప్రచురణము. 1935 సం.

ఈ చోడకవి కవికుల గురువుపైఁ దనప్రత్యేక భావము నిట్లు దెలుపుకొనినాఁడు.

క. భాసురమతి వాల్మీకి వ్యాసాదులుచనిన జగతివరకవితా సిం।
హాసన మెక్కి కవీంద్రులదాసులుగా నేకి కాళిదాసుఁడు పేరిన్మ్"

పై ప్రత్యేక గౌరవభావమును చోడకవి, తద్భావచ్ఛాయానుసరణరూపమునఁ బ్రకటించినరీతిని ఈ క్రింది యుదాహరణములు వ్యక్తముసేయగలవు.

స్థాణ్వాశ్రమములో అకాలవసంతర్తులక్షణములను వర్ణించుచు కాళిదాసు తన. కు. సం.లో "కుబేరగుప్తాందిశ ముష్ణరశ్మౌగంతుం ప్రయాతేసమయం విలంఘ్య। దిగ్దక్షిణా గంధవహం ముఖేన వ్యలీక నిశ్వాసమివోత్ససర్జ॥" (3-25)

పై శ్లోకభావమును చోడగవి గ్రహించియిదే సందర్భమున

క. తనసూడగు ధన దదిశాం
గననిసుఁ డొనఁగూడఁ బోకగనియామ్య దిశాం
గన నొచ్చి వెచ్చ నూర్చనొ
యన శిశిరవిముక్త దక్షిణానిలమెసఁగెన్॥ (4 ఆశ్వా)

ఇట్లేస్థాణ్వాఽశ్రమములో నకాలమున విజృంభించిన సమ్మోహనప్రకృతిని సర్వసమ్మోహనముగ వర్ణించుచు కాళిదాసు.

శ్లో. "మధుర్ద్విరేఫః కుసుమైకపాత్రే।
పపౌప్రియాం స్వామనువర్తమానః।
శృంగేణచ స్పర్శని మీలితాక్షీం
మృగీమ కండూయత కృష్ణసారః॥" (కు. సం. 3-36)

శ్లో॥ దదౌరసాత్పంకజరేణుగంధి। గజాయగండూష జలంకరేణుః।
అర్థోపభుక్తేన బిసేన జాయాం
సంభావయామాస రథాంగనామా॥ (కు. సం. 3-37)

పై శ్లోకభావములను గ్రహించి వేంకటాఽదిత్యుఁడు

సీ. కరియిచ్చునరమే సికరిణికి సల్లకీ।
పల్లవముల్లంబు పల్లవింప
మృగమర్థిఁగబళించి మృగికిచ్చునంచు
దర్భాంకురంబులు చిత్తమంకురింప
హంసపెక్కువనిచ్చు హంసికినోరన్నర
నెలదూడు మొగముల నెలమిమిగుల
భృంగము తావితో భృంగికి దయనిచ్చు
మధుధారముఖరాగముదముదలక (ఆశ్వా 4 ప. 469)

ఇట్లు భావక్రమమున దన స్వాంతంత్రతను జూపుచు నన్నిచోడ కవి చేసిన భావానుసరణ సందర్భములింకను ఎన్నియో నున్నవి. A కాళిదాసుపైని తెలుఁగుకవికిఁ గల మక్కువను జూపుటకే యీ యనుసరణములు చూపఁబడినవని మనవి.

ఇఁకనీకవు లిద్దరియొక్కయు కుమారసంభవములలోఁ గల "కల్పనల"ను గొన్నిటిని సరిపోల్చిచూచి, వానియందలి యౌచిత్య మును గన్గొందము.

తెలుఁగులో కావ్య కథోపక్రమణిక యిట్లుకలదు.

"—నా చెప్పం బూనిన దివ్యకథా సూత్రం బెట్టి దనిన, "సతీ జన్మంబున్ గణాధీశ్వరుజననము దక్షక్రతుధ్వంసమున్ పార్వతీ జన్మం బున్—"

ఇట "గణాధీశ్వరు జననము" ను వర్ణింపఁదలచిన చోడకవి కిఁ బ్రసక్తానుప్రసక్తముగా సతీశివుల గజకేళి కూడ నవసరమైనది. ఈ వర్ణనలో చోడకవి, ప్రపంచమునకే ఆదిదంపతులైన సతీశివులంగూర్చి తన ప్రబంధములో

A చూ 5-41 కి తెలుఁగు 1-15, 5-60 కి తెలుఁగు 7.19; 5-9 కి తెలుఁగు 6-472; 3-42 కి తెలుఁగు 5-469 మొదలగునవి.

"ఆదిమూర్తులు శివశక్తులచల మతులు
హరుఁడు సతియును సురతార్థులై విహీన
తరములగు మృగరూపముల్ దాల్చిరనినఁ
గాము మాయల నెవ్వార లేమిగారు।" (అశ్వా। ప. 104)

ఇఁకఁ గాళిదాసు తన కుమారసంభవములో

"………సతీ సతీయోగవిసృష్టదేహా తాంజన్మనే శైల వధూం ప్రపేదే"

అనిమాత్రమే "సతి జన్మంబు" ను సూచించి "గణాధీశ్వరు జననమును" విడిచినాఁడు. విడువకున్నచోఁ గాళిదాసుకూడ "అచల మతులగు నాదిమూర్తులను" కామమాయలలో జిక్కింపఁ జేయ వలసివచ్చునేమో? తెలుఁగులోనికి వేంచేసియున్న శివశక్తులు "అచలమతులు" కదా! ఇట్టివారికి కాముని చేతిలో జిక్కియుండుట యెందులకు గల్గినదో? పోనిండు. పురాణకథ ఏ ద్రావిడ దేశముననో అట్లున్నదని సమాధానమిచ్చెదరా? "………అన్యథావా ప్రకల్పయేత్" అని కవులు ఇతిహాసమును మార్చవచ్చును కదా! కనుకనే కాళిదాసు తన దివ్యపాత్రయగు శివునకు సామాన్యమానవునకువలె నిట్టిపాట్లు లేకుండుటకై "గణాధీశ్వర జననకథను విడనాడెను. మన్మథుడు తనపై సమ్మోహనాఽస్త్రమును బ్రయోగించిన తరుణములోఁ గూడ నీశివుఁడు తన చిత్తమును కామునకుఁ జిక్కనీయ లేదు.

"అథేంద్రియక్షోభ మయుగ్మనేత్రః పునర్వశిత్వా ద్బలవన్నిగృహ్య। హేతుంస్వచేతో వికృతేః దిదృక్షుః। అని యీశ్వరుని" జితేంద్రియత్వమును కాళిదాసు "వశిత్వాత్" అనునొక్క విశేషణముతో నిలఁబెట్టి దివ్యపాత్రయొక్క దివ్యత్వమునిటదీపింపఁ జేసినాడు.

(చూ. కు. సం. సర్గ 3. శ్లో 69)

ఈవర్ణనచే "భౌతికశక్తి, ఆధ్యాత్మికశక్తిని ఎప్పటికిని జయించలేదు" అను పరమార్థము కాంతాసమ్మితముగ లోకమునకుబోధింపఁ

బడినది. ఈ మహోపదేశము తెలుఁగు కుమారసంభవములో విపర్యస్తమైనది. జగత్తునకే తల్లిదండ్రులైన యీదంపతులరతి, ధర్మప్రవణమై జితేంద్రియత్వ పూర్వకమైనపుడే జగత్తునకు మార్గదర్శకముగఁ బ్రసిద్ధము కాఁగలదు. మొత్తముపై తెలుఁగులోని "గజకేళి" కల్పనము జితేంద్రియుని, ఇంద్రియజితునిగా మార్చి విశ్వేశ్వరపాత్రకు "...విహీనతరత్వమును" గల్పించినది. ఇంతియేకాదు.

"ఏకత్రైవానురాగశ్చేత్తిర్యఙ్మ్లేచ్ఛగతోఽపివా"

అనునాలంకారిక వచనమును బట్టి యిట (తెలుఁగులో) రసాభాసముకూడ కలిగినదనవచ్చును. కనుకనే మన కాళిదాసు ఇన్నియనర్థములతోఁగూడిన యీ గజకేళికల్పనమును విడిచినాఁడు. "ఔచిత్యభంజనాన్నాన్య ద్రసభంగస్యకారణ" మ్మనికదా యభియుక్తోక్తి. ఇట్టివే మఱికొన్ని కల్పనలు.

మంచుకొండపై నేకాంతముగఁ దప మొనరించుచున్న యీశ్వరుని దర్శించుటకై చలిమల ఱేఁడు చనుదెంచు సందర్భమునఁ దెనుఁగులో "ఆహిమవంతుఁడప్పు...డవాజివరూథదంతి సామంత విలాసినీ స్వజనమంత్రి పురోహిత భృత్యయుక్తుఁడై"

"నిజకళత్రపుత్రీ సమేతుండై చనుదెంచి...నిజదేహాది సమస్త రాజ్యవిభవంబులు నీశ్వరు శ్రీపాదంబులకు నివేదించి

(ఆశ్వా 3-వ. 339)

ఉండఁగా "నిరతిశయ సమాధినిష్ఠలోనున్న యీశ్వరుఁడద్దానికి సంతసించి గిరిరాజునకు వరంబులొసంగెనఁట."

ప్రస్తుతమున శివునకు సతీవియోగము కలుగుటచే నతఁడు విముక్తసంగుఁడై యేకాంతముగాఁ దపస్సుచేసికొనుటకు అనువుగానున్న హిమవంతమునకు వచ్చినాఁడు. ఇట్టి యేకాంతవాసియొద్దకు ఉచ్చైశ్శిరస్కుఁడైన గిరిరాజు దండయాత్రకు వెడలినట్లు ఇంతదండుతో

వెళ్ళుట యిప్పుడుచితముగాఁ దోఁచదు. సర్వసంగపరిత్యాగియైనవానికి "సమస్తరాజ్యవిభవసమర్పణము" ఎందులకు? ఈ విలాసినీ జనము అతని తపోభంగమునకు చక్కని సరససాధనము కాదా? ఈ యసందర్భములలోనే యొక్కటియు సంస్కృతమునఁ గానరాదు.

"అనర్ఘ్యమర్ఘ్యేణ తమద్రినాథః
స్వర్గౌకసామర్చిత మర్చయిత్వా।
ఆరాధనాయాస్య సఖీసమేతాం
సమాదిదేశ ప్రయతాం తనూజాం" (కు. సం. సర్గ 1 శ్లో 58)

"నగరాజు, సర్వదేవతాఽఽరాధ్యుఁడైన యీశ్వరుని సమీపించి యథార్హముగఁ బూజించి యతనిని ఆరాధించుటకై నియమవంతురాలైన గిరిజను, సఖీమాత్రసహాయను నియమించెనట. ఔరా! ఏంత సూచితి! ఎంతలోకస్వభావజ్ఞత!

ఎంత దేశకాలపాత్రాభిజ్ఞత! లోకస్వభావజ్ఞుఁడైన యొకమహారాజు తనయింటికిఁ దపశ్చరణకై వేంచేసియున్న యొక దివ్యతపస్వియెడ చూపవలసిన గౌరవము ఇట్టిదేకదా! ఒకవేళ తానే సేవించరాదా? అందురేమో? భావిదేవతాకార్యనిర్వహణమునకై గిరిరాజుయొక్క ప్రస్తుతకర్తవ్యమిదియే. గిరిజను సఖీసమేతగా నియమించుటలో నెంతయో ప్రయోజనమున్నది. లోకజ్ఞుఁడైన వానిచేతలిట్టివేకదా! తెలుఁగు కావ్యమునందలి గిరిరాజుకూడ చోడకవివలె శైవుఁడు కాన శివభక్తిని దెలుపుకొనుటకే యింత యార్భాటముతో శివునియొద్దకుఁ జేరియుండు ననుకొను లోకజ్ఞత యిట కుంటుపడలేదా?" కావ్యప్రయోజనములలో

"కావ్యంయశసేఽర్థకృతే వ్యవహారవిదే....."

అని లోకవ్యవహారజ్ఞానముకూడ ముఖ్యమైనదికదా! నారద వాక్యమునుబట్టి గిరిజ, గిరీశుని దేవ్యమైయున్నది. మున్ముందు గిరిరాజ సప్తర్షులు రాయబారులై వచ్చి గిరిజను గిరిశునకు గోరినపుడు గిరిరాజు తన తనయనుగూర్చి "ఏహివిశ్వాఽత్మనే గౌరి భిక్షాసివరి

కల్పితా।..." అనును. దీనినిబట్టి సంస్కృత నగరాజు శివద్రవ్యమైన నగజను శివసపర్య కుపయుక్తమగునట్లు మొదటనే శివునకర్పించి, తనదూరదృష్టిని వెలయించినాఁడు. తెలుఁగుకృతిలో నీ ముఖ్యక్రియలు వ్యష్టమైనది. ఇంకొక విరుద్ధము చూడుడు.

"........గణికాసమూహితోడ గిరిజ పూజించెఁ బసిఁడితామరలవరదు"

తపశ్చరణ సమయములో ఈ "గణికాసమూహి"ని ప్రవేశపెట్టిన చోడకవి భావమేమో? సంస్కృత గిరిజకున్న నియమవతిత్వము తెనుఁగు గిరిజకేదీ!

ఇక చోడకవియొక్క యీశ్వరపాత్రదైన యవస్థ చూడుఁడు

"ఇట్లు మదనపరవశయగుచున్న పార్వతి ముఖాలంకారంబుఁ గనుంగొని సొగిసి యాక్షణంబయీశుఁడు మఱియుం గనుబేటంబైన దోవగొనక సామాన్యమానవుడువోలె" ఇట్లు తలపోయును.

"పులకాంకురంబులు దలలెత్తి మేనుగంపింపఁగోమలిఁ గౌఁగిలింపఁదలచు రాగోత్కటమున సైరణలేక మానినిగాయ్వినఁబై బడిఁ కలనయఁదలచు లలితాంగియవయవములు సూచిమదిదనివోవక చూడ్కులఁద్రావఁదలచు దనమహత్వంబుఁ దెలియక తరుణిపొందు పడయ నీడ్వడి తేకువ వావఁదలచు. ఇట్లు చోడకవియొక్క జితేంద్రియుడు ఒక్కవ్రేల్మిడిలో పెంపు సెడికామునివలలోఁ జిక్కినాఁడు.

(కూ. ఆశ్వా. 8. ప 523)

ఇట కవిరాజశిఖామణి, సామాన్యమానవ మానసిక దశా పరిణామ చిత్రణములో మాత్రము తిక్కనను జక్కగ ననుకరించియున్నట్లు కనుపించును. ఇట తిక్కన కీచకుడు స్మరణకువచ్చును. సైరంధ్రినిజూచి మనోజవికారమగ్నుఁడైన కీచకుఁడు

"అనియనియుగ్గడించు ధృతియుల్లలనాడినఁదల్లడించుబై కొనుతలపోతనించుమది కోర్కులు పేర్చిన నప్పళించునెట్టన (విరాటపర్వం2-31)

"తన్వంగిమవ్వంపుఁదనులత నెసగెడు నునుగాంతి వెల్లువమునఁగ బార మెలఁగ దలపేదియాసింహబలుఁ డనంగునట్టియాడెడు జంత్రంబు పగిదినుండె (విరాటపర్వం 2-37)

రజోగుణాహంకారములతో బరవశుఁడైన యీయవివేకి కీచకునకు యిట్టి మదనపరతంత్రత సహజమైనదే. వాని జితేంద్రియుఁడని ప్రపంచప్రశస్తిగన్న యొక దివ్యపాత్రకు అసమయమున నిట్టి విరాళి నంటగట్టుట యుక్తము కాదనిపించును. కనుకనే కాళిదాస కవీశ్వరుఁడు వికారకారకుఁడైన పూవిలుకానిని ఒక్క వ్రేల్మిడిలో భస్మసాత్కృతుని చేసి తన జితేంద్రియత్వమును చెక్కుచదరనీయక కాపాడినాఁడు.

"వికారహేతౌ సతివిక్రియంతే యేషాం నచేతాంసి త ఏవధీరాః" అనిముందే యీకవీశ్వరుఁడు నుడివినాఁడుకదా! ఇక మదనుఁడు చోడకవి మహేశ్వరునిబట్టి ముప్పుద్రిప్పలంబెట్టి మూఁడు చెఱువుల నీళ్ళను ద్రావించినట్లు

"ఒక్కట గ్రక్కునముంచి మీఁదికిం।
దేలగనెత్తెఁ జూట్టెహరిఁ ద్రిప్పలబెట్టె మనోజుఁడుబ్బగాన్॥"

(ఆశ్వా 4. 513)

ఇట్లు ఒక దివ్యపాత్రను చోడకవి కాముని చేతిలో కీలుబొమ్మగాఁ జేయుటచే కావ్యోపదేశము మఱుగుపడుటే కాక "మహాజనోయేన గతస్సపంథాః" అనుసూక్తిచే విపరీతభావముకూడ లోకమునఁ జనించవచ్చును.

— తపోవన గమన ఘట్టము —

తండ్రి, తపశ్చరణకు వలదనగా చోడకవి గిరిజాప్రవర్తనము కన్యకాజన శీలమునకు విరుద్ధమై, పాఠకులను భయగ్రస్తులఁగా జేయుచున్నది.

"అనియనేక ప్రకారంబులఁ దన్నునిబ్బందివడం బలుకుచున్న వారి నందఱం గటాక్షించి కోపరసాభరితాఽకుంచితభ్రూల తార క్త

నయనాస్ఫురితాఽధరయగుచు గిరిరాజనందన పరిచ్ఛేదించి" "చెవుడ
పడంగనల్లడలు జీరుచునన్నొక పెండు A జేసి ఖిరారి వియవియంచు
బుజ్జవములన్నియు నెన్నగనేల నాకు నీభవనమున నీశ్వరుండ పతి
ప్రాణము దేహముచిత్తవృత్తులున్ శివపదపంకజార్పణము సేసితిఁబాసి
మీకు నింతలోన్॥" (ఆశ్వా 7)

అని తెగంబలికిన మారువలు కనోడితద్గమనమున కందఱు సమ్మ
తించిరి".

తెలుఁగులో తండ్రి తనయులమధ్య ఒక తుపాను రేగినదైనది.
కూతురి యార్భాటమున కచ్చటి బంధుగులే భీతిలి యామెయిష్టమున
కామెను విడిచిరి. ఒకమహారాజు నాజ్ఞనుకాదని ఒకకన్యక ఆతని నిట్లు
ధిక్కరించి గద్దించుట కన్యకాజన శీలమునకు కళంకాపాదకముకాదా!
మఱియుఁ దనజీవితసర్వస్వము శివుడేఁయనియు "నిక నింతటితో మీకును
నాకునుసరి" అన్న గిరిజ, తండ్రి మున్నగువారి యనుమతి పొందిన
పిమ్మటంగూడ తపఃప్రదేశమునకుఁ జేరవలదా?

"హరిణీవచ్ఛాదె కానకుందపము సేయం బోదమంచున్ మృగిం
బురుడున్ మావిడి నీవు క్రమ్మఱ దెనన్ బోఁ జోపియుంచున్ నవాజిర
చూతంబులఁ గాఁగిలించుకొను..."

ఈ కల్పనచే గిరిజఁ (తెలుఁగులో) ఒకరిబలవంతముపై
దపమునకు నెళ్ళవలసినట్లు, తడయుచు, విహారయాత్రకు వెడలినట్లు
న్నది. ఐనచో నింతటి గందరగోళమెందులకు? తమ రాచఱికము
చూపుకొనుటకా? ఇట్టి ప్రత్యేక భావములు, లోకోపదేశదక్షములైన
కావ్యములలో గల్పనలుగా జేయుట యుచితముకాఁగలదా? పోనిండు
తెలుఁగు గిరిజ యిప్పటికైనను దపోవనమునకు వెళ్ళగఁల్గినదా? లేదు
"గిరినందన గిరినందన తరుగుల్మలతానదీ నదప్రాకట నిర్ఘరసర
పులినలతాం తరములవిహరించుచును ముదంబోదవమదిన్" (688 ప

A పుడుకు

ఇది యొక, రాకన్నియచేసెడు విహారయాత్రవంటిదికాదా!

ఈ యవసరములలో నొక్కటియు సంస్కృతగిరిజకు సంక్రమింప లేదు. ప్రత్యుత ప్రకృష్టమైన కన్యకాజనముయొక్క ముగ్ధమోహన వృత్తమే - ఉత్తమకులసంజాతయగు నొకయుత్తమోత్తమ శీలవతి యగు కన్యకయొక్క మనుసిగ్గుదొంతరలలో దోబూచులాడుచున్న యొకకన్యకాఽభిలషితమే - లోకస్వభావమున, కతిసన్నిహితముగా నిట కాళిదాసుచేఁ జిత్రింపఁ బడినది. చూడుఁడు. "కదా చిదాసన్న సఖీముఖేనసామనోరథజ్ఞం పితరం మనస్వినీ। అయాచతాఽరణ్య నివాసమాత్మనః ఫలోదయాం తాయతపస్సమాధయే॥ (కు. సం. 5-6)

"అథానురూపాఽభినివేశతోషిణా కృతాభ్యనుజ్ఞాగురుణా గరీయసా। ప్రజాసుపశ్చాత్ప్రథితం తదాఖ్యయాజగామ గౌరీశిఖరం శిఖండిమత్॥ (కు. సం. 5-7)

గిరిజ ఒకరోజున సఖీముఖమున తండ్రికి తనకోరిక నెఱింగించుట. ఆకోరికకు సంతసించిన తండ్రిచేతపశ్చగణమున కంగీకరింపఁబడుట. వెంటనే గౌరి మున్ముందు "గౌరీశంకర్" అనఁబడు శిఖరమును జేరుట.

ఈ సన్నివేశము, లోకమున కాదర్శప్రాయము. ఒక మహారాజైన తండ్రికి, అతనిపుత్రిక యెదుటఁబడక స్వసఖీముఖమున తన కోరిక నెఱింగించుట అతడంగీకరించుటలలోఁగల లోకస్వభావము, అందును గౌరవకుటుంబమునకుఁ జెందిన యొకతండ్రియొక్కయు,తత్తనయయొక్కయు నుదాగపవిత్ర, ప్రకృష్టతమప్రభావ భావితప్రవర్తనలు నిట కాళిదాసుచే నద్దములోవలెఁ జూపఁబడినవి. ఇట్టి సన్నివేశముల యందే ఆయా పాత్రల స్వభావోన్మీలనము, దీనిచే లోకస్వభావజ్ఞత అనునివి సంప్రాప్తములై తన్ముఖమున నిట్టికావ్యములేచతుర్వర్గ సంభవ పద్మములగుచుండును. చోడుని గిరిజాకుమారిలో నిట్టిముగ్ధప్రకృతి ముచ్చటకైనఁ గానరాకుండెఁగదా! కనుకనే కవి, లోకజ్ఞుఁడుకావలె

నందురు. ఇట్లే తెలుఁగున "ఇట్లు మునికుమారుండాక్షణంబ పరమే శ్వరుఁడైనఁ బార్వతి ఓట్టులికి యెదురుకొని తన్నోసరించుచు ఇట్లు హర గిరిజ లధికప్రణయరస...సాగరంబులను, నభిమానశీలంబుల నతి క్రమింపనున్న కన్నెఱింగి...చతురిక.

"గిరిసుత కన్యాగుణమాదరమున సుప్రతిష్ఠితము సేసిలసత్పరి
ణయ పూర్వకమునసీ। శ్వర! సుదతిపరిగ్రహింపు సన్మార్గమునన్॥
(906 ప)

"తమకంబున నరుగుమరా। లములంబుదరవమువిని చలాచల
మతిసం।గము వాసినట్లు నవసంగమభిరువురువదలిచతురికావచనగతిన్
ఇట్టిది లోకరువిద్ధమే యనవలెను. (908 ప)

"బుభుక్షితః కిం ద్వికరేణ భుంక్తే"

ఎంత యాఁకలి గొన్నవాడైనను రెండుచేతులతో భుజించునా? ఐనను ఇచ్చట చోడకవికల్పనచే నీశ్వరుఁడు రెండుచేతులతో భుజించి నట్లున్నది. ఒక దాసీప్రబోధమునకు లేక మందలింపునకు ఒక దివ్య పాత్రపాల్పడవలసిన పాట్లు ఇట ఈశ్వరునంతవానికి వచ్చినవి. శ్రుతి మించిరాగానఁబడినది. సంస్కృతమున నిదేసన్నివేశము చూడండి.

"తంవీక్ష్య వేపథుమతీ సరసాంగయష్టిః
నిక్షేపణాయపదముద్ధృతముద్వహంతీ।
మార్గాచలవ్యతికరాకులితేవసింధుః
శైలాధిరాజతనయా నయయౌనతస్థౌ॥"

మాయావటువు మహేశ్వరుడైనంతనే గిరిజాకుమారిలోని శృంగారరసభావముద్గతమైనది. ఒకమూలనుండి నునుసిగ్గుదొంతరలు లేచుచున్న, మఱియొకమూలనుండి శృంగారభావవాహిని ప్రవహించి ముందుకుఁద్రోసికొనివచ్చున్నది. ఈ భావద్వయసంఘర్షణాసమయములో సిగ్గుగిరిజాపదమును అటనుండి వెళ్ళుటకు పైకెత్తించుచుండఁగా శృంగార

భావస్రవంతి ఆమెత్తిన కాలినట్లే నిలిపి ఆమె నటనుండికదలనిచ్చుట లేదు. ఇట్లు ముందుగా జనించిన సిగ్గును శృంగార భావము ణంచిపెట్టి తన బలమును జూపుచున్నది. ఈ క్రమమునే సూచించుచు సిగ్గు, ఆమెకు భయకంపములను (వేపథుమతీ) పుట్టించగా శృంగార భావము ఆమె యంగములను (చిఱుచెమటలచే) ఆవహించి సాత్వికభావస్విన్నము చేసినది. (సరసాంగయష్టి) ఇట్టి సంఘర్షణాసమయమున ఆమె మనస్సు ఎట్లున్నదో తెలుపుటకే యిట యద్భుతమైనయుపమ ఉంచఁబడినది.

ఒక నదీప్రవాహముముందునకుద్రోసికొని ప్రవహించుచుండగాఁ మధ్యేమార్గములోనున్న ఒక పర్వతముతో ఆ నదీప్రవాహము వెళ్ళి గ్రుద్దుకొనును. అట్టిసమయమున ఆప్రవాహవేగము క్షణకాలము పర్వతప్రతిబంధకముచే ఆపఁబడును. కాని ప్రవాహ స్వభావము ముందునకు ప్రసరించును. ఇట్టిసమయమున ఆప్రవాహస్థితి ఒక క్షణ మాత్రము ముందునకుఁ బోఁజాలక పర్వతమువద్ద నిలువను లేక కింకర్తవ్యతామూఢమై, క్షణకాలము కల్లోలితమైయుండును. ఇట్లే ప్రస్తుతమున గిరిజయొక్క శృంగార భావప్రవాహమునకు మార్గమధ్యములో హఠాత్తుగ ఈశ్వరపర్వత మడ్డుతగిలినది. భావప్రవాహ వేగము ముందుకు నెట్టుచుండగా ఆప్రవాహవేగమును ఈశ్వరపర్వతమాపినది. తన చిరకాలతపఃఫలము ఈశ్వరరూపముతో ప్రత్యక్షము కాఁగా ఆమె తత్ఫలమును విడిచి వెళ్ళలేకున్నది. క్రొత్త పెండ్లికుమారుని యెదుట ధైర్యముగానిలబడుటకుఆమెసిగ్గు ఒప్పుకొనకున్నది.ఈ భావద్వయసంఘర్షణలో గిరిజామానసము కింకర్తవ్యతామూఢమై క్షణకాలము ఆనదీప్రవాహమువలె కల్లోలితమైనది. కనుక గిరిజ ఈశ్వరసన్నిధిని విడిచి వెళ్ళను లేదు; నిలువను లేదు. భళీ! ఎంత చక్కనిసరససన్నివేశము! ఇట కాఁబోవు పెండ్లికూఁతురియొక్క మానసికభావములు కాఁబోవు పెండ్లికొడుకుయొక్క సన్నిధిలో ఎన్నిమార్పులు చెందుచుండునో ఎన్నిసంఘర్షణలకు గుఱియగునో X రే కిరణముచేఁజూపినట్లు మన కాళిదాసు

తన ఉపమాకిరణములతోఁ జూపినాఁడు. చోడకవి గిరిజకు ఇష్టముగ్ధమో హనభావము లేదే! కాఁబోవు పెండ్లికొడుకును పెండ్లికూఁతురు ఎదుర్కొ— నుట ఉత్తమకులసంజాతయగు కన్యయొక్క శీలమునకు తగునా?

పై విధముగా నీకవులిర్వురును దమ కావ్యములలో దమయభి రుచులను దమ కల్పనలద్వారా తెలిపినారు. నన్నె చోడకవి కవితా శైలిలో నందవేసినచేయి. కాళిదాసు లోకస్వభావజ్ఞుఁడగు కవికుల గురువు. లోకవ్యవహారజ్ఞానమునకు కాళిదాసకావ్యములు ఉత్తమ పాఠ్యములగుచున్నవి.

నిగమశర్మ, నిరంకుశుల భార్యలు

శ్రీ శివలెంక శ్రీరామచంద్రమూర్తి, ఎం. ఏ.,
గవర్నమెంటు ఎపిగ్రఫిస్ట్సు ఆఫీస్, ఉదకమండలము.

"పరసారస్వత పట్టభద్రులు కవుల్ వర్ణించి వర్ణించియున్
సరసావంతయుఁ గానలేరు తుద మోహావిభ్రమాంభోధికిన్"

అని తెనాలివారి తీర్మానము. నిగమశర్మోపాఖ్యానమునను, నిరంకుశో పాఖ్యానమునను గూడ నీ విభ్రమాంభోధీ ఫేనరింఖోళులే సాంద్రముగ నావరించినవి. మన కథానాయకులు నిగమశర్మ నిరంకుశులు. ఈరెండు పాత్రల పరిణితకిని దోహదముచేయు పాత్రలు వారి భార్యలు. ఈ నాయకులిరువురును సాధించెడు ప్రయోజనములు భిన్నములు. నిగమ శర్మ పాత్ర ప్రయోజనము పాండురంగమహాత్మ్య పాఠకుల మనస్సు నకు హత్తుకొనునట్లు చేయుట. ఇఁక నిరంకుశుని పాత్ర ప్రయోజన మున మోక్షసాధనకుఁ గామము సైతము మార్గదర్శకమేయని నిరూ పించుట, రుద్రయ మతము– "కలరు సుమీ మనోజశరకంపిత ధైర్య శరవ్యులై తలంపుల వచనంబులం గ్రియల భోగవతీ జనమంద యుచ్చ నిచ్చలముగఁ బూని తక్కిన విచారము దూరముఁ జేసినట్టి మొక్క

లపు మనుష్యులుం బుధులు గానని సద్గతిఁ గన్నవారిలన్" (నిరం. 1-40) అని రుద్రయ గ్రంథమున బుధులను గూడ మించిపోయిన పురుష పుంగవుఁడు నిరంకుశుఁడు. రుద్రయ కావ్యములోఁ గామమను నది విపరీతార్థ రమణీయమైనది. కామోపాసన యను రూపాజీవా రాజాననోపాసనమైనది. ఇట్టి కామమున నీఁదులాడి యీఁదులాడి యొడ్డు బట్టినాఁడు నిరంకుశుఁడు. ఇట్టి ప్రతిపాదనలు గల కావ్య సృష్టియే కావచ్చును "కావ్యాలాపాంశ్చ వర్జయేత్" అనుటకుఁ గారణము. మొత్తము మీఁద నిగమశర్మ నిరంకుశులిరువురును బ్రయోజనాపేక్షితయా యవతరించిన వారే యయినను గాలప్రభావము వలన నైన నేమి కవుల యాత్మీయత కారణమున నైన నేమి రాను రాను విశృంఖలముగఁ బ్రవర్తించినారు. అసలు వీరికి వంశకర్త గుణనిధి. ఈ భావవిహంగము శ్రీనాథునిలోనుండి యున్ముఖమై, రామకృష్ణునిలో నున్నతస్థాయిని బొంది, రుద్రయ వేసిన వలలోఁ దగుల్కొనినది.

ఏ పాత్ర స్వరూప స్వభావములైనను ప్రయోజనోన్ముఖ గమనములనను గవి తనకుఁ దానై చెప్పుట కావ్యధర్మముగాదు. ప్రధాన పాత్రలకుఁ దదితర పాత్రలతోఁగల సంబంధము ద్వారమునగాని, సన్నివేశప్రకల్పన ద్వారమునఁగాని యాచిత్రీకరణము జరిగిననే కావ్యమున బిగువు, కవి ప్రతిభ వ్యక్తమగును. ఇక్కడ నిగమశర్మ నిరంకుశుల భార్యల పాత్ర ప్రయోజన మిట్టిది. మొట్ట మొదట కథానాయకుల వార యావత పరాయణత, కులాంగనా వైముఖ్యము, క్రమముగా వేశ్యాలోలత, కులాంగనా నిరసనము ప్రదర్శితములగుటతో పాఠకులకుఁ గథానాయకుల యెడల వైమనస్యము, వారి భార్యల యెడల పూర్తి సానుభూతి కల్గును. అనగా నిగమశర్మ నిరంకుశుల పాత్ర పరిణతి యవగత మగు నన్నమాట. పాఠకునకుఁ గథానాయకుల భార్యల యెడల సానుభూతి పరాకోటి ముట్టుటతో నా పాత్రల ప్రయోజనము

పరిపూర్ణమగును. ఇట్లే కవి పాఠకుని మనోవీథినుండి ఆ 'భార్యల పాత్రల'ను నిష్క్రమింపఁజేసి, పాఠకుని దృష్టిని కథానాయకులపై లగ్నమగునట్లు చేయును. ఈ దృష్టితో నిగమశర్మ నిరంకుశుల భార్యల పాత్ర నిర్వహణ విషయపరిశీలన ప్రస్తుతాంశము.1

నిగమశర్మ భార్య "నవీన కులాంగన." కనుక నేరమా ముద్దరాలు సాహసించి తన యెదుటపడి మాటాడదు. సౌందర్యవతి, వినయశీల. ఎంతయుఁ గుట్టికనలంగియు నత్తమామల చిత్తంబు వచ్చునట్లు భక్తిశక్తులు మెఱసి పాటులంబడు" నట్టి యిల్లాలు. ఏమైననేమి, యీమె యౌవనము, సౌందర్యము వన చంద్రికా వైభవములైనవి. ఆమె స్థితి పాఠకులకే కాదు జాలికల్గించుట, యీమె యాఁడుబిడ్డ - నిగమశర్మ యక్కకును 'కన్నీరుట్టిప'డునట్లు చేసినది. ఇట్టి చిత్రణతో బ్రప్రథమముననే రామకృష్ణుఁడామె శోక స్థాయిని గల్పించినాఁడు. పాఠకహృదయములో ఆడుబిడ్డ 'కడుపు చుమ్మలువో'బాధపడునంతలో, నిగమశర్మ "చుక్క తెగిపడినవడువున నెక్కడ నుండియో" వచ్చి పడినాఁడు. ఇట్టి సన్నివేశప్రకల్పనకు కవికిఁ బాఠక మనస్తత్త్వము దెలియవలెను. కథానాయకుఁడూరిమీఁద 'బలాదూరు' యయినపుడింటియొద్ద నాతని యిల్లాలి పరిస్థితిని నామె యాఁడుపడుచు 'ద్వారమున' ప్రదర్శించి, సరిగ నప్పుడే కథానాయకుని బాఠకుని కండ్ల యెదుటకుఁ దెచ్చుటతో గవి చాలవఱకు దానాశించిన ప్రయోజనమును - కథానాయకుని భార్యపట్ల సానుభూతి, కథానాయకునెడ వైమనస్యము - బాఠకులనుండి పొందుచున్నాఁడు. ఇది కవి ప్రతిభ.

ఇక్కడనే మఱియొక్క సన్నివేశమును గూర్చినాఁడు. రామకృష్ణుఁడు. అట్లింటికి భర్త వచ్చినను నాఁడుపడుచు ప్రక్కనుండఁగా

1 'నిగమశర్మ భార్య: పాత్ర నిర్వహణ శిల్పము' అను పేర సాహితి (అక్టోబరు'64) లో నేను ప్రకటించిన వ్యాసమునందలి విషయములు కొన్ని పునరావృత్తములైనవి.

సతని యెదుట పడలేక "వెనుకదెస నెడఁగలిసియున్న" నిగమశర్మ భార్యకు నేత్రసంజ్ఞ నొసరించినదట నిగమశర్మ యక్క. అప్పటికి ధిటవు దెచ్చుకొని-

"ఆ పైదలి ప్రాణేశ్వరు
శ్రీ పాద ద్వయముఁ గడిగె శీతల వారిన్
వ్యాపృత నిజ నిశ్వాస జ
తాపంబునఁ గొంత కొంత తప్తము గాఁగన్"

అపరాధి యయినను భర్తగావున అనురాగములో ('ప్రాణేశ్వరు'), నెంతయు భక్తి పురస్సరముగ ('శ్రీపాదద్వయము') జల్లని నీటితో గాళుల గడిగినది. ఆమె వేడి నిట్టూర్పుతో నిగమశర్మ కాలి తడి యారిపోవనారంభించినది. ఆమె 'గుట్టోజని' తనమంతయు నిక్కడ కరడుగట్టినది. ఆమె నిట్టూర్పు ఆవేదనా భరితము. ఆ నిట్టూర్పును గమనింపగలుగునది, యాంతర్యము నర్థముచేసికొనవలసినది నిగమశర్మ యొక్కఁడే. పై వారికి నేమియుఁ దెలియదు. ఎంత గుంభన! ఆ మాత్రమర్థము చేసికొనఁగల శక్తియే నిగమశర్మకు నుండినచో నామె బ్రదుకింత బండలయ్యెడిది కాదు గదా యని పాఠకున కనిపించుటలో, సానుభూతి నిగమశర్మ భార్యయెడల, అసహ్యము నిగమశర్మ యెడలఁ గలుగును. అక్కడితో ఆ 'భార్యపాత్ర' ప్రయోజనము నెఱవేఱును. ఇఁక బఠిత మనస్సునుండి నిగమశర్మ భార్యను నిష్క్రమింపఁజేయుటకు రామకృష్ణుఁడు నిగమశర్మ ప్రదర్శించిన స్వల్పకాలిక సద్బుద్ధిని -తుపానుకు ముందుండెడు సముద్రమందలి శాంతి వంటిదానిని వర్ణించి "తేనె పూసిన కత్తి ధాత్రసురుం" డని హెచ్చరించి, మెలకువలోఁ బఠితను నిగమశర్మవైపున కాకర్షించి, నిగమశర్మ పలాయనముతో నాతని భార్య ప్రసంగమును వదలివేసినాఁడు. ఇట్లు నిగమశర్మ భార్య పల్లెత్తి మాటాడకుండఁగనే తనపబ్బము గడవుకొని పోయినది.

ఇక నిరంకుశుని భార్య నిరంకుశుడును "సవిస్తర సురతా నైక పథచారి" "బలపమును గత్తియును బూని ప్రజల యిండ్లగన్ పెట్టనిదొక్కటే కాని కొదవ కడమ దుర్వ్యృత్తులన్నియుఁ గలవా నతఁడు." ఈ నిరంకుశ ప్రవర్తనను నాతని భార్య "బహువత్సరముల దీగమతిఁ జూచినదట. కాపురమునకువచ్చి బహు వత్సరములయినని తనభర్త నదవులోనుంచుకొనుటకు నీమె ప్రియత్నించిన జాడయే లేదు నవీన కులాంగన కాదుగదా ముగ్ధవలె ఊరకుండుటకు చివరకొకనా డత్తతో దన బాధనంతను వాయివిడిచి వెళ్ళఁబోసికొననది.

"అత్తవు సర్వలక్షణ సమగ్రి గుణాఢ్యవు నన్ను దిట్టనున్
మొత్తనె కాని నీ కొడుకు మూఢత మానుపవేల వాఁడు రో
తొత్తుల మారియై గృహము దొక్కక యెక్కొకదానిఁబూనికన్
గుత్తకునందు నుంచుకొని కోకలురూకలు జోకనీయఁగన్.

అని ఈమాటల నన్నిటి నామె సకరుణంబుగాఁ నన్నదట. కరుణయే కానవచ్చుచున్నదో లేక కసియే కానవచ్చుచున్నదో పోనిండు. కాని యీ పద్యముఁ జదివిన మనకుమాత్రము నిరంకుశుని భార్య నోరు గలదియే యనిపించును. 'ఇందఱున్నారే యెక్కరైన నాతనిని మందలించలేరా' యని యింటిలో నందఱిమీఁద విఱుచుకొనిపడినది. ఒకరి వస్తువును మఱియొకరా చక్కదిద్దనలసినది ? అంతటితో నాగలేదా యతివ వివిధాలాపములతోఁ దన నెఱజాణతనమును, నొప్పిదమును బ్రకటించుకొనినది. "మగఁడు సంసార నివర్తనఁ జేసి యిట్లు తిరిగిన మనమునఁ గోపింపకెట్టి మగనాలుండు" అని 'సవాలు' చేసినది. ఈ వాగాడంబరమును జూచిన పతిత కీమె భర్త నదుపులోనమదికిఁ దెచ్చుకొనుటకు బాగుగ బ్రియత్నించునని యనిపించును, కాని కడకు నిరుత్సాహము మాత్రము గలుగును.

తల్లి హితబోధవలన గాకపోయినను "ప్రొద్దుపోయినదని తలా

రులకు వెఱచి" యయిన నాపూటకు నింటిపట్టున నుండఁదలఁచు కొనినాఁడు నిరంకుశుఁడు. ఇక నారాత్రి ముచ్చట.

"అలివేణీమణి సిగ్గుచేత నతవక్త్రాంభోజయై రెండు చే
తుల బాగాలొసఁగంగఁ బోయినఁ గృపాదూరీకృతుండై ఘన
జ్వలనజ్వాల కరాళమైన యొక నిశ్వాసంబుఁ గావించి యవ్వలి
మోమయ్యె ... ..."

అందఱిపైన నంతగ విఱిచుకొనిపడి, స్వోత్కర్షను బ్రకటించికొనిన యీ మానినీమణి యతనియెదుట మఱి పలుకాడలేదు.

"తమకంబు లేక కారు
ణ్యముఁ జూపకతేఁడు కులాంగనా పగపీక్షా
విముఖత్వమిట్లు చూపిన
గుమగుమమని శోకవహ్ని గుబ్బతిలంగన్.

"అకటా యింతకుఁ దెచ్చెనే యనుచు నత్యాపన్నయై బాలవ
ల్లికలో వీడియముంచి పంచశర కేళీవాంఛ చాలించి చం
పకగంధిన్ దనలోన మెచ్చుకొనుచుం బద్మాసనుం దిట్టుచున్
వికలంబైన మనంబుతో నిదురఁ జెందెం దత్సమీపస్థలిన్"

దీనిలో బాఠకునకు దన చేతకానితనమునకు వారిపైన వీరిపైన విఱిచుకొని పడుటతప్ప నిరంకుశుని భార్యకు మఱేమియుఁ జేతకాదని తెలియును. అందువలన నవసరమైనంత సానుభూతి పాఠకునినుండి యీ పాత్రకు లభింపజాలదు. మఱి యిఁక నాపాత్ర సాధించినదేమి యున్నది?

నిగమశర్మ భార్య, నిరంకుశులభార్యలలో నిగమశర్మ భార్యయె 'సత్తెకాలపు ముత్తైదువ' లక్షణములు గన్పించును. నిరంకుశుని భార్యలో అధునాతన స్త్రీలక్షణములు గన్పించును. ఇటువంటి పాత్రలపై సానుభూతి పఠితలో గల్గించుటకు నాపాత్రలను పరోక్షముగ నిర్వహించుకొని రావలయును. ఇట్టిమెలకువ రామకృష్ణునిలోఁ గలదు. అతని

ప్రతిభయంతయు 'నిగమశర్మ అక్క'ను సృజించుటలో గలదు. నిగమశర్మ యిల్లాలి మనస్సును మనకు విప్పిచెప్పునది యామెయే. నిగమశర్మ భార్యకు నందఱతోను స్వవిషయమును జెప్పుకొనవలసిన పనియేమున్నది? భర్తతో దాను చెప్పవలసినది యేదో గుంభనగ జెప్పనే చెప్పినది. కాని నిరంకుశునియిల్లాలుమాత్రమిందులకు బూర్తిగా వ్యతిరేకము. నిగమశర్మ భార్యలోగల మాత్రమైనను సమర్థత నిరంకుశుని యిల్లాలిలో లేకపోయినది. నిగమశర్మభార్య తన యాఁడుబిడ్డ సానుభూతిని బొందుట మూలమున నిగమశర్మను "కులవధూరత్నంబుఁ గుస్తరించు" పలుకుఁ దెచ్చికొనినది. అసలు రామకృష్ణుఁడు నిగమశర్మ యొక్క పాత్రద్వారమున పాఠకహృదయమును గమనించుచునే యున్నాఁడు. మఱి నిగమశర్మ భార్య తన యాఁడుబిడ్డ సానుభూతిని బొందగల్గినదన పఠితల సానుభూతిని బొందినదన్నమాటయే కదా. ఇదియే రామకృష్ణునిలోఁ గలదియును, రుద్రయలోఁ దపించినదియు నైన యింగితము.

ఇఁక రెండవది—ఇట్టి ప్రత్యేకప్రయోజనము నాశించు పాత్రలెంతకును వినయసౌహార్దములతోఁ గూడి యుండవలెను. అప్పుడే పాఠకుల సానుభూతి యాపాత్రలకుఁ దేలికగ లభించును. నిగమశర్మభార్య "నలంగియు నత్తమామల చిత్తంబువచ్చినట్లు భక్తిశక్తులు మెఱసి పాటులుబడుటచేతనే మఱదలు నోరువిడిచి చెప్పుకొనకపోయినను దమ్ముని మందలించుటకుఁ బూనుకొనినది. యాఁడుపడుచు.నిరంకుశుని యిల్లాలు మాత్రమిందులకుఁ బూర్తిగ వ్యతిరేకము. ఎంతకు నత్తచేఁ దిట్లు, దెబ్బలుతినుటయే యామెకుఁ లాభించెను.

ఈ రెండుపాత్రలును కరుణరసాత్మకములైనవి. ప్రధానపాత్ర పరిణతికి దోహదముచేయుచు నీపాత్రలు తమ యక్కఱ తీరగనే రంగమునుండి నిష్క్రమింతురు. దానితోఁ బాఠకుని దృష్టి కథానాయకులపై లగ్నమగును. అందువలన నీ పాత్రలు పఠితను గరుణరసావధికిఁ

జేర్పలేవు. ఈవిషయములోఁగూడ, మిగతఁ జాలవిషయములలో వలెనే, నిగమశర్మ భార్యపాత్రి నిర్వాహణలోగల శిల్పపుమెలకువ నిరంకుశుని భార్యపాత్రి యందుఁగానరాదు. ఈ రెండుపాత్రిలును భర్తలచే నుపేక్షింపఁబడి ఈ ఉపేక్షితత్వ మొకటి పరిత సానుభూతిని దేలికగ బొందగలుగుటకుఁ గారణమగుచది. ఇట్టి ఉపేక్షితత్వమును బరమావధికి గొనిపోవుటకే. ఈ రెండుపాత్రిలకును గవులిరువురును బేడలుకూడ పెట్టలేదు. దీనితోఁ వీరిరువురు నెంత యుపేక్షితలో మనకుఁ దెలియుచున్నది. ఇదియొక శిల్పపు మెలకువ.

ఇంతకును నిగమశర్మ నిరంకుశులిరువురు నొకరిని మించిన పురుషపుంగవులు. మఱియొకరు నిగమశర్మలో నొక సున్నితత్వము గన్పించును. కొంతకుఁ గొంతమైన నిల్లాలి నాదరించినాఁడు. ఇఁక నిరంకుశుఁడు కేవలము తెంపరి. అతఁడు భార్యముఖమైనను జూడలేదు. నిగమశర్మకుఁ దన యక్కయెడల రవంత కొంకుగలదు. ఇక నిరంకుశుఁడో "అప్పసెల్లెండ్రిపై నాదరంబులు సూపి యరణముల్ గొని పోయి యుపహరించు" మహానుభావుఁడు!

మొత్తముమీఁద రామకృష్ణునిలోఁ గల యింగితము. పాత్రి నిర్వాహణశక్తి, శిల్పపు మెలకువలు రుద్రియులో లోపించినవి. పాఠకుఁడు నిగమశర్మ యిల్లాలియెడలఁ బొందినట్లు నిరంకుశుని యిల్లాలి యెడల సానుభూతిని బొందలేడు. అందుచే నేప్రియోజనమునకై నిగమశర్మభార్య, నిరంకుశునిభార్య పాత్రిలు సృజింపఁబడినవో యాప్రియోజనమును నిగమశర్మభార్య పాత్రి సాధించఁగల్గుచున్నది. నిరంకుశునిభార్య సాధించలేకపోవుచున్నది. ఈ దృష్టితోఁజూచిన నిరంకుశుని భార్యపాత్రి సంయమనములేని కవిదృష్టిలోఁబడిన కమనీయప్రకృతి దృశ్యమైనది. నిగమశర్మ భార్యపాత్రి ప్రతిభావంతుడైన కవికిఁగలిగిన రమణీయ భావప్రరోహమైనది.

కళింగదేశము–కొంగుమండలము

వీనికి ప్రాచీన సంబంధములు గలవా ?

రచన:- కె. ఎస్. కోదండరామయ్య, ఎం. ఏ. బి, టి.

హోసూరు, సేలముజిల్లా.

కొన్ని నెలలక్రితము విజనగరసామ్రాజ్య చరిత్రలోని, సాళువ నరసింహరాయలు, మఱియు కృష్ణదేవరాయలు వీరిరువురి దండయాత్రలను సంబంధించిన కొన్ని వివరములను పరిశీలించుటకోసము కళింగ దేశచరిత్రమును, అలాగే కొంగుమండలము (కోయంబత్తూరుజిల్లా) చరిత్రమును జదువుట తటస్థించినది. ఇట్లు చదువుచుండగ, ఈ రెండు ప్రాంతములందుఁగల కొన్ని స్థలముల పేర్లు, గ్రామాలు, కొండలు, నీటివనరులు మొదలగు వాని పేళ్లు స్మరణకు వచ్చి, పురాతనకాలమున ఈ రెండు దేశములకు నేదో యొక విధమగు సంబంధము, మఱియు సన్నికటత్వము ఉండియుండుననను తలంపు మనస్సునకు తట్టినది. కొంగు దేశమున కళింగ, ఆంధ్ర వలసల జాడలున్నట్లు కనఁబడినది. ఇది నాలో నొక విధమగు ఆశ్చర్యమును, కుతూహలమునుగూడ గలిగించినది. ఆనాఁటినుండి యీ విషయమును గుఱించి ఆలోచించుచునే యుంటిని. మరల నీ విషయమును గుఱించి కొంత పరిశీలనకూడ చేసినాను. నాకు మొదటతట్టిన యూహ క్రమక్రమముగా బలపడుచు వచ్చినదే కాని. ఇంచుకంతయైనను తగ్గలేదు. ఏదో యొక ప్రాచీన కాలమునఁ ఈ రెండు దేశములకు సంబంధముండి, తర్వాత గల్గిన చారిత్రకసంభవాల కారణముగా ఆ సంబంధములు విడిపోయి, నేఁడు వానిని గుర్తించుటకుఁగూడ వీలుకాని పరిస్థితియందున్నట్లు తోఁచినది. నాకు తట్టిన యూహాలు యథార్థములుగావచ్చును. కాకపోవచ్చును; కాని ఎట్లయినను, యీ నా యూహాలను చరిత్ర పరిశోధకులకును, ఆంధ్రపాఠకమహాశయులకును తెలియఁజేయుట మంచిదను తలంపుతో నీ వ్యాసమును వ్రాయుచున్నాను. ఆంధ్ర చరిత్ర నిష్ణాతులు, చరిత్రా

భిమానులు, నా యీ సాహసమును మన్నించి, పరిశీలనకుఁ గడంగ వలయునని మనవిచేయుచున్నాను.

పై రెండు దేశముల ప్రాచీనత.

ఈ రెండు దేశములకును గల సంబంధమును గుఱించి తెలిసి కొనుటకు ముందు, ఆ రెంటియొక్క ప్రాచీనతలను గుఱించి తెలిసికొన వలసియున్నది, అనఁగా ఈ రెండు దేశములలో కళింగ దేశము ప్రాచీన మైనదా! లేక కొంగుమండలము ప్రాచీనమైనదాయనుటను గనుగొన వలయును. అందువలన మొదట కళింగ దేశవిషయమును జూతము.

కళింగ దేశము చాల పురాతనమైనది. మఱియు ప్రసిద్ధిగాంచి నది. దీని ప్రాచీనతను గుఱించి సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులగు, శ్రీ రాళ్ళబండి సుబ్బారావుగారు, ఇట్లు వ్రాసియున్నారు. "హిందూ దేశమునగల బహు ప్రాచీనమైనట్టియు, సుప్రసిద్ధమైనట్టియు, దేశము లలో నొకటి కళింగము. ఋగ్వేదమునందును, బ్రాహ్మణ, బౌద్ధ వాఙ్మయములందును, మహాభారత, రామాయణాది పురాణము లందును, రఘువంశాదికావ్యములందును, అశోకుని శాసనాదులందును, ఖారవేలుని, సముద్రగుప్తుని, గాంగ, చాళుక్య, చోళాదిరాజుల శిలా, తామ్రశాసనాదులందును, ఈ దేశముయొక్కయు, అందలి ప్రజల యొక్కయు, రాజకీయ, సాంఘిక, మతాది విషయములు చక్కఁగాఁ దెలుఁబడినవి." [చూ. కళింగ దేశ చరిత్రము. పుట 431].

శ్రీ నీలకంఠదాస పండితులు, ఎం. ఏ. ఎం. ఎల్. ఏ. గారీ విధముగ వ్రాసియున్నారు. "వేద, సూత్రకాలమునుండియు, అంగ, వంగ దేశముల మార్గమున కళింగము కొట్టకొనదైనను, ఆర్యావర్త మునకుఁ జెందిన దేశము." [చూ. పై గ్రంథము. పుట 276]

కీ. శే. డా॥ కృష్ణస్వామి అయ్యంగారు, ఎం. ఏ. పి. హెచ్ డి. గారిట్లు వ్రాసియున్నారు. "ప్రస్తుతము ఒరిస్సాయనఁబడు దేశమున కా పేరు, 'ఒఢ్ర దేశము' నుండి వచ్చినది. కళింగము, ఉత్కళము,

ఓఢ్రము, లేక ఒడ్డె, దరాగ్ణలోని యొకభాగము................ ఈ రాజ్యములలో, కళింగము పురాతనమైనదిగాఁగానబడుచున్నది....... క్రీస్తుపూర్వము కొన్ని సంవత్సరముల క్రిందట కళింగమున్నత దశలో నుండి దక్కనునందలి శాతవాహనులతో సమముగా గాల్గొన్నెను..." [చూ. పై గ్రంథము పుట 250-51].

శ్రీమాన్ కళాంబి రాఘవాచార్యులు ఎం. ఏ. బి. ఎల్. గారిట్లు వ్రాసియున్నారు. "కళింగ దేశము బహుపురాతనమైనది. పురాణేతిహాసములందును, ప్రాచీనగ్రంథములందును, కళింగము పలుమారు పేర్కొనఁబడినది." [చూ. పుట 239]

శ్రీ కే. వి. సుబ్రహ్మణ్య అయ్యరు, బి. ఏ. ఎం. ఆర్. ఏ. ఎస్. గారిట్లు వ్రాసియున్నారు. "హిందూదేశములోని ప్రాచీన దేశవిభాగములలో కళింగ మొక్కటి."

[The country of Kalinga is one of the oldest territorial divisions of India...." Vide. Notes on Kalinga History, Page 257 Mythic Society Journal. Vol. XII 1921-22.)

ఇంతేగాక, భరతఖండమందు ప్రాచీనకాలమందుండిన ఛప్పన్న (56) దేశములలో కళింగ మొకటియని పెక్కు ప్రాచీనగ్రంథములందుఁ జెప్పఁబడియున్నది,

ఇంతవఱకుఁ జెప్పఁబడిన ఆధారములనుండి కళింగ దేశము కడు ప్రాచీనము, ప్రసిద్ధము, మఱియు ప్రాముఖ్యముగల్గినదేశమని తెలియుచున్నది. ఇక కొంగుమండలముయొక్క ప్రాచీనతను పరిశీలింతము,

కొంగుమండలమును గుఱించిన విషయములుగాని, తుదకు దాని పేరుగాని ప్రాచీన గ్రంథములం దేనియందును లేదు. అశోకుని శిలాశాసనములందా పేరగపడదు. భారతదేశములో ప్రాచీనకాలమందుండిన, అంగ, వంగ, కళింగాది దేశనామముల జాబితాలో దానిపేరు లేదు. బ్రహ్మాండపురాణమున భరతఖండమందలి దేశముల జాబితాలుగలవు.

ఈ పురాణోక్తమైన దక్షిణాపథజనపదములలో పాండ్య, కేరళ, చోళ, కొంకణాదిదేశముల నామములున్నవి; కాని, కొంగుమండలము పేరు చెప్పఁబడలేదు. ఈవిషయములనుండి కొంగుమండలము ప్రాచీనమైనది కాదని తేటపడుచున్నది. కళింగరాజ్యము కంటెను, కొంగుమండలము కడు అర్వాచీనమైనదని స్పష్టముగాఁ దెలియుచున్నది.

కొంగు దేశము పేరు, మొట్టమొదటిసారిగ తమిళభాషలోని సంఘకాలపు వాఙ్మయ గ్రంథములందుఁ గనఁబడుచున్నది. ఆ వాఙ్మయమునకుఁ జెందిన, "అహనానూరు', మఱియు 'పుఱనానూరు' మొదలగు గ్రంథములలో ఈ కొంగుదేశము పేర్కొనఁబడియున్నది. మఱియు ఈ దేశమును గుఱించిన కొన్నివిషయములుగూడ చెప్పఁబడి యున్నవి. సంఘవాఙ్మయపు కాలము క్రీ. శ. 100 నుండి 250 వఱకు వ్యాపించియుండినదని తమిళచరిత్రకారులు పెక్కుమంది నిశ్చయించి యున్నారు. [చూ. నీలకంఠశాస్త్రిగారి, ఏ హిస్టరీ ఆఫ్ ది సౌత్ ఇండియా. పు. 112.

"The Sangam age may be teken to have extended from say. A. D. 100 to 250"]

ఈ యాధారములనుబట్టి 'కొంగుమండలము' లేక కొంగునాఁడు అను రాజ్యవిభాగము క్రీ. శ. మొదటి శతాబ్దమునందో లేక దానికిఁ గొంతముందో ఏర్పడియుండునని తెలియుచున్నది. ఇట్లు, ఈ రెండు దేశముల ప్రాచీనతకు సంబంధించిన యాధారములను జూడఁగా కళింగ దేశమునకున్నంత ప్రాచీనతగాని, ప్రసిద్ధిగాని, కొంగుదేశమునకు లేదనియు, ఇది చాల ఇటీవల నేర్పడినదనియుఁ దెలియుచున్నది.

కొంగుమండలము—తన్నామోత్పత్తి.

కొంగుమండలమునకు ఆ పేరెటువచ్చెనో తెలిసికొనవలయును. ఇంతవఱకు దీని నామోత్పత్తిని గుఱించి యెవ్వరును జక్కగ పరిశీలించినట్లు కనఁబడదు. దీనియుత్పత్తిని గుఱించిన యంశములు ఆంధ్ర

కారావృతముగ నున్నందున ఈ నామోత్పత్తిని గుఱించి వ్రాసినవారు తమతమ యిష్టానుసారముగ నూహించి వ్రాయుచు వచ్చినారు. కాఁబట్టి తన్నామోత్పత్తినిగుఱించి కొంత పరిశీలింపవలసియున్నది. ఇట్లు గావించుటకుముందు ఇంతవఱకు నీ నామమునుగుఱించి తమిళ పండితులు, మఱియు చరిత్రకారులు చెప్పియుండు వివరణములను దెలిసి కొనవలయును.

కొంగుదేశ చరిత్రకారుల అభిప్రాయములు

(1) కొంగుదేశముచేర చోళ, పాండ్య, తొండ, మైసూరులను దేశముల అంచులలోనున్నదనియు. అంచు అను పదమునకు తమిళ భాషలో 'కంగు' అను పేరుగలదనియు, ఆకంగుపదమే 'కొంగు' అను పదముగామాఱి ఈదేశమునకు 'కొంగు' అను పేరు గలిగినదనియు కొందఱూహించియున్నారు.

(2) ఇది కొండలధికముగా నుండు దేశము. అందువలన తేనె విశేషముగా లభించును. తేనెలలో 'కొంగు' అను నొకరకము తేనె గలదఁట. దీనినిబట్టి ఈ దేశమునకు 'కొంగు' దేశము అను పేరు గలిగి యుండునని, మఱికొందఱూహించియున్నారు.

(3) తమిళములో 'కొక్కు' అనుపదమునకు మామిడియను అర్థమున్నదఁట. ఈదేశములో మామిడిపండ్లు ఎక్కువగా లభించు చున్నందున, 'కొక్కు' అనుపదము 'కొంగు' అనుపదముగా మాఱి, మామిడిపండ్లు అధికముగా లభించుదేశము లేక 'కొంగునాఁడు' అను పేరేర్పడి యుండునని వేఱు కొందఱు చెప్పిరి.

(4) కొంగుదేశమును క్రీ. శ. 3 వ శతాబ్దినుండి 10 వ శతాబ్ది వఱకు పశ్చిమ గంగరాజులు పాలించినారు. వారిరాజ్యము 'గంగవాడి' యని పిలువఁబడుచుండెను. ఈ గంగులను అరవభాషలో 'గంగర్' అని చెప్పుదురు. ఈ 'గంగర్' అనుశబ్దము 'కొంగర్' అనుశబ్దముగా మాఱినదనియు, 'కొంగర్' అను వారుండు దేశముగనుక 'కొంగర్

నాఁడు' లేక 'కొంగునాఁడు' అను పేరుగలిగినదనియు నింకను కొందఱు చెప్పిరి. మఱికొందఱు, 'గంగవాడి' యను పేరే 'కొంగు' యని మాఱి తుదకు 'కొంగునాఁడు' అయినదనియు చెప్పియున్నారు.

ఇట్లు 'కొంగు' అను పేరునకు సరియైన యుత్పత్తి తెలియక తమిళపండితు లొక్కొక్కరొక్కొక్క విధముగా నూహించి వ్రాసియున్నారు. కావున, వీనియన్నిటికంటెను సమంజసమైన ఉత్పత్తిని కనుగొనుటకు సాధ్యమగునేమో ప్రయత్నింతము.

కొంగునాఁడు—లన్నామోత్పత్తి

కొంగునాడుయొక్క ప్రాచీనచరిత్రను దెలిసికొనవలయుననిన, దానికాపేరెటులువచ్చెనో తెలిసికొనవలయును. కళింగదేశములోని ప్రాచీన రాజకీయవిభాగములను గుఱించి చదువుచుండఁగా, కొంగునామోత్పత్తి మనస్సునకుఁ దట్టినది. ఆవిషయమిట్లున్నది. సర్వసాధారణముగా గోదావరి మఱియు మహానదులమధ్యనుండు ప్రదేశమునకు కళింగదేశము అను పేరున్నప్పటికిని,పూర్వమొకప్పుడీ రాజ్యము గంగానది ముఖప్రాంతమువఱకును, వ్యాపించియుండెనని తెలియుచున్నది. ప్రాచీనకాలమున ఈ విశాలమైనదేశము 1. ఉత్కలము, 2. కొంగోడు 3. కళింగము అను మూఁడుభాగములుగ నుండెనని తెలియుచున్నది. ఒకప్పుడీభాగములు స్వతంత్రరాజ్యములుగఁ గూడ నుండినవి. ఈ మూఁటిలో ప్రస్తుతము మనము రెండవ రాజకీయవిభాగమగు 'కొంగోడు'ను గుఱించి పరిశీలింపవలసియున్నది.

కొంగోడు దేశము

ఈరాజ్యము చిల్కాసరస్సునకు నుత్తర పశ్చిమముగా వ్యాపించియుండెనని కళింగదేశచరిత్రమునుండి తెలియుచున్నది. ప్రస్తుత మీ ప్రాంతమున 'సోనుపురము', బౌద్,కిమిడి, గుంసూరు జమీనులున్నవి. ఈ దేశముగుండ 'శాలిమ' యనునది ప్రవహించుచున్నది. దేశము చాల భాగము కొండలమయము. దీనిచుట్టుకొలత సుమారు రెండువందల

నైశ్లుండెనఁట. (చూ. కళింగ దేశచరిత్రము.పుట. 509) కళింగ దేశము. దీనికి దక్షిణమునసుండెను. ఈ కళింగ దేశము ఆకాలమున ప్రస్తుతపు ఆంధ్ర దేశములోని పిఠాపురమువఱకు వ్యాపించియుండెనని చరిత్రగ్రంథములనుండి తెలియుచున్నది. అనఁగా ప్రస్తుతపు శ్రీకాకుళముజిల్లా, విశాఖపట్టణముజిల్లా మఱియు తూర్పుగోదావరిజిల్లాలోఁగొంత భాగము కళింగ దేశాంతర్భాగములుగ నుండెనన్నమాట. పైనిజెప్పిన 'కొంగోడు' రాజ్యమునకు 'కొంగూటో' యను పేరుకూడ నుండెనఁట. ఇఁక నీ 'కొంగోడు' అనుపేరును పరిశీలింతము.

'కొంగోడు' అనుపేరునందు 'కొంగు+ఓడు' అను రెండుపదములున్నట్లు తెలియుచున్నది. ఈ ఓడశబ్దము 'ఓఢ్ర' శబ్దమునకు మూలరూపము. ఓడయనుదానికి 'ఓట' లేక 'ఒట' యనురూపములున్నట్లుగూడఁ దెలియుచున్నది. 'కొంగోడు' దేశమనఁగా ఓఢ్రులను జాతివారుండిన 'కొంగు'దేశమని యర్థమగుచున్నది. (ఒకవేళ ఓఢ్రులలో 'కొంగు' అను తెగవారుండియుండవచ్చును) కాని ఓఢ్రులీదేశమున మొదటినుండియు నుండినవారు కారని కళింగ దేశ చరిత్రములనుండి తెలియుచున్నది. ఈ ఓఢ్రులు ప్రప్రథమమున ఉత్కళింగములోని పశ్చిమ భాగమునసుండిరఁట. కొంతకాలమునకు ఉత్కళుల ప్రతాపము తగ్గినపిదప ఓఢ్రులు పశ్చిమభాగమునుండి ఈ కొంగు దేశములోనికిని, ఉత్తరకళింగ దేశములోనికిని వలసవచ్చిరఁట. ఓఢ్రులీదేశమునకు అత్యధికముగా వచ్చి స్థిరనివాసములు కల్పించుకొన్నందునఁగాఁబోలు ఈదేశమునకు 'కొంగోడు' అనుపేరు గల్గియుండును. ఎట్లయినను 'కొంగోడు' ఓఢ్రుల ఆధిక్యమును గలిగియుండిన దేశమనుట నిక్కము. ఇట్లు ప్రాచీనకాలమున చిల్కసరస్సు పరిసరప్రాంతమున 'కొంగు'అను దేశముండెననుట తథ్యము. ఇది ప్రస్తుతపు ఉత్తర గంజాంజిల్లా, మఱియు కటకముజిల్లాలకు సరిపోయియుండెనని తెలియుచున్నది.

కొంగుమండలము.

కళింగములోని కొంగు (కొంగోదు) దేశమునకును, దక్షిణమున నుండు 'కొంగు' మండలమునకును చక్కని నామసామ్యమున్నది. ఈ సామ్యమెట్లు సిద్ధించినది ? వీనిలో నొకప్రాంతమునుండి ప్రజలు మఱియొక ప్రాంతమునకు వలస వచ్చి నెలకొని, ఆ వలసస్థానమునకు తమ పూర్వనివాసప్రాంతము పేరుపెట్టినపుడు ఏర్పడునుగదా! అందువలన ఈ రెండుప్రాంతములలో దేనినుండి దేనికి ప్రజలు వలసవచ్చి నెలకొనిరో కనుగొనవలయును. ఇంతకుముందు, కొంగుమండలము కంటెను, కొంగోదు దేశమే చాల పురాతనమైనదని నిరూపించియున్నాను. అందువలన కొంగోదురాజ్యమునుండి ప్రాచీనకాలమున ప్రజలు దక్షిణముగా వలసలువచ్చి, ప్రస్తుతము కోయంబత్తూరుజిల్లా అనఁబడు కొంగుమండల ప్రాంతములో స్థిరనివాసము కల్పించుకొనిరనియు, తామే దేశమునుండి వచ్చిరో ఆప్రాంతము పేరే క్రొత్తనివాసప్రాంతమునకు కూడ నుంచిరనియు తెలియుచున్నది. అందువలననే ఈ దక్షిణవలస ప్రాంతమునకు 'కొంగు' మండలము, అనుపేరు గల్గినది. ఈ దక్షిణ కొంగుమండలమున నేడుకూడ ప్రాచీనకాలమునాఁటి కళింగ, ఆంధ్రముల వలసల జాడలు స్పష్టముగఁ గనఁబడుచున్నవి. ఈవిధముగ దక్షిణమున కొంగుమండలమేర్పడినది.

దీనినిబట్టి, ఈ కొంగుమండలమునకు ప్రాచీన కొంగోదు దేశమే మూలస్థానమని దృఢముగఁ జెప్పవచ్చును. ప్రాచీనకాలమునఁ బ్రజలు కళింగదేశమునుండి దక్షిణప్రాంతములకు వలసలు వచ్చినట్లు చారిత్రకాధారములు గలవు. మఱియు పురాతనకాలమున కళింగదేశమున బౌద్ధమతము వ్యాప్తియుండుండెను. ఇట్టి వలసలను బౌద్ధమత సిద్ధాంతములుకూడ ప్రోత్సహించినటులు తెలియుచున్నది. ఇంతేగాక, పూర్వకాలమున ఉత్తరదేశములోని పెక్కుప్రాంతములనుండి ప్రజలు దక్షిణదేశమునకు వలసగావచ్చినట్లును, అందును ముఖ్యముగా మైసూరు పీఠ

భూమి అంచులందును, కోయంబత్తూరు, మఱియు మధురజిల్లాల నదీ ప్రాంతములందును వారు నెలకొనినటులు కొంగుదేశచరిత్ర గ్రంథము లనుండి తెలియుచున్నది. సుప్రసిద్ధ చరిత్రపరిశోధకులుకూడ ఈవిష యమును గుఱించి వ్రాసియున్నారు. [చూ. నీలకంఠశాస్త్రిగారి. ఏ. హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియా పుట. 74.

"All names of villages along the Weston Ghatsmay be taken to indicate that the immigrants hugged the line of the adjacent Highlands and peopled the skirts of Mysore, and Coimbatore and Madura districts before they spread else where"]

కొంగుమండలము, మఱియు తత్పరిసరప్రాంతములలోని గ్రామ నామాలు, నీటివనరుల పేళ్లు మొదలగునవి ప్రాచీనకాలమున ప్రజలు కళింగద్దేశమునుండి యిచ్చటికి వచ్చినటను దెలియజేయునని పైని జెప్పియున్నాను. దానిని గుఱించినవివరముల నిచ్చటఁ దెలియఁజేసె దను. ఇట్లుగావించుటకు ముందు, ఈకొంగుమండలముయొక్క స్వరూ పమును, దానియెల్లలనుగూర్చి కొంతవఱకుఁ దెలిసికొనవలసియున్నది. అందువలన ఆవిషయములను సంగ్రహముగ వివరించెదను.

ప్రాచీన కొంగుమండలమునకు జెందిన యెక్కువభాగము. ప్రస్తుతము కోయంబత్తూరుజిల్లాలోనే యున్నది. ఇంతేగాక, నేటి సేలముజిల్లాలోని, నామకల్లు, సేలము, తిరుచెంగోడు, రాశిపురము అను తాలూకాలు, పూర్వము కొంగుదేశములోనుండెను. అందు వలన ప్రాచీనకాలమున కొంగుమండలము తగినంత వైశాల్యముగలిగి యుండినదని తెలియుచున్నది. (గతశతాబ్దాదియందు,ఆంగ్లప్రభుత్వము వారు, పైనిజేర్కొన్న నాలుగు తాలూకాలను, కొంగుమండలము నుండిఁ విడదీసి, దానితో మైసూరు పీఠభూమికి సంబంధించిన బారా మహాలు, మఱియుఁ బాలఘాటు అను ప్రాంతములనుజేర్చి క్రొత్తగా సేలము అనుజిల్లాను నిర్మించినారు].

కావేరీనది యీ కొంగుదేశములో నించుమించుగ మధ్యభాగమున, ఉత్తరమునుండి దక్షిణముగా ప్రవహించుచున్నది. ప్రస్తుతమిది పై సేలము, మఱియు కోయంబత్తూరుజిల్లాలకు మధ్య ఎల్లగానున్నది. కోయంబత్తూరుజిల్లాను అరవవారు 'కోవై' జిల్లాయని పిలుతురు. ఈ జిల్లాకు ప్రస్తుతము 'కోయంబత్తూరు నగరము' ముఖ్యపట్టణముగా నున్నది. పూర్వము చాలకాలము 'ధారాపురము' అనుపట్టణము ముఖ్యపట్టణముగా నుండెను. చోళుల పరిపాలనాకాలమున ఈ 'ధారాపురమునకు 'రాజరాజపురము' అను పేరుండెనఁట. అంతకుపూర్వము దానికి 'స్కంధపురము' అను పేరుండినట్లు దెలియుచున్నది.

ఈవిషయములను మనస్సునందుంచుకొని ప్రస్తుతాంశములను పరిశీలింతము. కొంగుమండలమున ప్రాచీనకాలమునాఁటి కళింగాంధ్ర వలసల జాడలు గనబడుచున్నవనియు, కళింగమునుండి వలస వచ్చినవారీప్రాంతమున నివాసము లేర్పఱచుకొనిరనియు పైని జెప్పియున్నాను. ఇప్పుడిచ్చటి పెక్కుగ్రామములు ప్రాచీన కళింగదేశపు వలసలనుటను విశదపఱచెదను. అవి :—

1. కులితలై గ్రామము :—పూర్వము కొంగుమండలమునకు 'కులితలై' అనుగ్రామము తూర్పు సరిహద్దుగనుండెనని కొంగుదేశ చరిత్రములందుఁ జెప్పబడియున్నది. ఈగ్రామము ప్రస్తుతము తిరుచినాపల్లిజిల్లాలో ఆపేరేగల యొకతాలూకాకు ముఖ్యపట్టణముగానున్నది. ఇక, ఈ పేరుగల గ్రామము ప్రాచీన కొంగోడురాజ్యములో నుండెనేమో చూతము. అట్టులుండినపక్షమున ఆ గ్రామమునుండి ప్రజలిక్కడికి వలసవచ్చిరనియు,నక్కడివారు నిర్మించుకొన్నగ్రామమునకా పేరే పెట్టిరనియుఁ జెప్పవచ్చును. కళింగదేశ చరిత్రపుటలను దిరుగవేసి చూచినయెడల 'కలితాల'యనుగ్రామము నేఁడుకూడ నుండుటను కనుగొనవచ్చును. ఇది 'దంతాపురము'నకు సమీపముననున్నది.

పూర్వమిదియొక రేవుపట్టణముగ నుండెనట. (చూ. క. దే. చరిత్రము. పుట. 192].

అరవవారు 'తల' అను తెలుగుపదమును 'తలై'యని యుచ్చరింతురు. అందువలన 'ఖలితాల' యనునది 'కుతితాలై'యగుచున్నది. వ్యవహారమున 'ఖలితలై' యని యగును. ఇది తమిళపదముగాదు. ఓఢ్రపదము. 'కుళితలై' యనుగ్రామము ప్రాచీన కళింగవలసయనుట కిదియొక మంచి నిదర్శనము.

2. కోయంబత్తూరు :-ఇదికూడ నొక ప్రాచీనకళింగ వలస గ్రామమే. ఈదూరమునకీ పేరెట్లువచ్చెనో చూతము. దీని నామోత్పత్తినిగురించి తమిళపండితులు పెక్కువిధములుగఁ జెప్పియున్నారు. పూర్వ మీదేశమును 'కోసరులు' అనునొక తెగవారు పాలించిరఁట' ["The kongu was governed by a line of Kings named kosar and they are often mentioned in Tamil classical literature" (vide. Mystic Society Journal Volume. XII 1921-22. Sir S. K. Iiyangar]

వారు తమకొక నగరమును నిర్మించుకొన్నారఁట. ఆ క్రొత్త నగరమునకు 'కోసర్ పుత్తూర్' (కోసరుల క్రొత్తయూరు) అను పేరు గలిగెనఁట. ఆ పేరే కాలక్రమమున 'కోయంబత్తూరు'గ మారెనఁట. సుప్రసిద్ధ తమిళపరిశోధకులు, కే. శే. ఆర్. రాఘవైయ్యంగారు అను వారీ అభిప్రాయమును మొట్టమొదట సూచించినారు. "కోసర్ పుత్తూరే కోయంబతూరని మారినదని" వారు వ్రాసియున్నారు.

కాని, 'కొంగునాల్ప్రివరలారు' (కొంగునాడు చరిత్రము)అను గ్రంథమును వ్రాసిన శ్రీ ఎం.రామచంద్రన్ శెట్టిగారు, ఈ యూహను అంగీకరించక ఖండించుచు క్రిందివిధముగ వ్రాసియున్నారు. "కోసరులు తమిళసంఘకాలమున నుండిరని కాని, ఆకాలమున కోయంబత్తురు ఉండినదనిగాని నిరూపించుటకు ఆధారములు లేవనియు, అందువలన

కోసరులకును, కోయంబత్తూరుకును ఎట్టిసంబంధమును లేదనియుఁ జెప్ప వలసియున్నది ? వారు ఈవిషయమునుగుఱించి మగల నిట్లు వ్రాసి యున్నారు. 'చోళన్ పూర్వపట్టయం' అనుగ్రంథమున, 'కోవన్' అను నొక ఇరుళజాతి వారీగ్రామమును, గట్టించెనని వ్రాయఁబడియున్నది. ఇట్లు, 'కోవన్' అను ఇరళుల నాయకుఁడు కట్టించి నివసించినందున దానికి 'కోవన్ పుత్తూర్' అను పేరు గలిగినది. అదియే కాలక్రమమున కోయంబత్తూరుగా మాఱినది. శాసనములలో 'కోవన్ పుత్తూర్' అను రూపమేయున్నది. అందువలన నీ యుత్పత్తియే సమంజసమైనది." (చూ. కొంగునాట్టువరలారు. "The old name of Coimbatore is Kovan Puttur"] (శ్రీరామచంద్రశెట్టిగారి యభిప్రాయమును పెక్కుమంది తమిళపండితులు, మఱియు చరిత్రకారులు అంగీకరించి యున్నారు. అందువలన కోవన్ పుతూరు అను రూపమే సరియైనదని మనము దృఢముగా నమ్మవచ్చును.

ఇఁక నీ 'కోవన్' అనుపదమును పరిశీలింతము. కోవన్ అను నది 'కోయ' లేక 'కోయరు' అను తెలుఁగుపేరునకు తమిళరూపము. తెలుఁగులోని రామ,కృష్ణ. బోయ. మొదలగు పేళ్లను అరవభాషలో రామన్, కృష్ణన్, బోయన్ అనురూపములతోఁ బిలుతురు. ఈ కోయలు ఆటవికజాతులకుఁ జెందినవారు. ఇట్టి కోయజాతివాడెవఁడో కట్టించియుండును. అందువలననే యీ గ్రామమునకు పూర్వము 'కోయనికొత్తూరు' అను పేరు గలిగియుండును. తమిళులీప్రాంతమున నెక్కువగ చేరినపిదప 'కొత్తూరు' (కొత్త+ఊరు) అను తెలుగుపద మును తొలగించి, ఆ యర్థమిచ్చు తమిళపదమగు (పుదు+ఊరు) 'పుదూరు' అనుపదమును చేర్చియుందురు. వ్యవహారమున 'పుదూరు' అనుపదము 'పుతూరు'గా మాఱును. ఈవిధముగ తెలుఁగుపేరైన 'కోయని కొతూరు' క్రమముగా 'కోవన్ పుతూర్'గా మాఱి తుదకు 'కోయంబతూరు'గా స్థిరపడినది. ఈవిధముగ తెలుఁగు గ్రామనామ

మున నెలకొనియుందురు. ఇదికూడ నొకకొండప్రాంతమే. ఇట్లు కోయంబత్తూరు ఒక ప్రాచీనమైన కళింగవలసయని విశదమైనది.

'కోయంబత్తూరుజిల్లా' యను తమిళగ్రంథమున ఈప్రాంతమునకు పురాతనకాలమున వచ్చి చేరిన వలసలనుగుఱించి యిట్లు వ్రాయఁబడి యున్నది. "ఒకప్పుడు కురుంబరులు, ఎయినరులు, బోయవారు, మొదలగుజాతివారీ కొంగుదేశములోనుండిరి. సంఘకాలమున మాలవర్, కోసర్, కొంగర్ అనుజాతులవారుకూడ నీప్రాంతమునకు వచ్చినట్లు ప్రాచీనగ్రంథములందు, 'మాలవరాజ' అనునతఁడొకఁడు భవానీ నదీ తీరమున నొక చిన్నప్రాంతమును పాలించుచుండెననియు, ఆప్రాంతమునకు 'ఈర్ నాడు' అను పేరుండెననియు వ్రాయఁబడియున్నది. (చూ. పు. 21) ఈ భవానీనది పడమటికనుమలలోఁ బుట్టి కోయంబత్తూరుజిల్లాలో నుత్తరభాగముననుండు గోపిశెట్టి పాళెము తాలూకాగుండ ప్రవహించి పిదప కావేరీనదిలో గలియుచున్నది. చరిత్రపరిశోధకులగు శ్రీ కె. ఏ. నీలకంఠశాస్త్రిగారు తమ దక్షిణ ఇండియాచరిత్రలో ఈవలసలను గుఱించి వ్రాయుచు, ప్రాచీనకాలమున ఉత్తరదేశమునుండి ఆర్యసంతతివారు వలసలు వలసలుగావచ్చి, మైసూరుపీఠభూమి అంచులందును కోయంబత్తూరు, మఱియు మధుర జిల్లాలగడి సీమలందును స్థిరనివాసము లేర్పరచుకొనిరని వ్రాసియున్నారు. (చూ. పు. 74-75.

"The Aryanization of the South was doubtless a slowprocess, spread over several Centuries.........All the names of villages along the westernghats may be taken to indicate that the immigrants hugged the line of the adjacent high lands and Peopled the skirts of Mysore and Coimbatore and Madura districts, before they spread elsewhere".

కోయంబత్తూరుజిల్లా ఉత్తరభాగమందు, అనఁగా నిప్పటి సత్యమంగలము, భవాని, ఈరోడు, కోయంబత్తూరు తాలూకాలుండు

ప్రాంతమున ప్రాచీనకాలమున 'ఓగునంగనాడు', 'ఈర్ నాడు' 'అరయనాడు' అను చిన్నచిన్నరాజ్యములుండినట్లు తెలియుచున్నది. ఇవియన్నియు ఉత్తరదేశమునుండి దక్షిణమునకు వలసవచ్చిన ఆర్యసంతతివారేర్పరచిన వలసప్రాంతములని చెప్పవచ్చును. క్రీస్తుశకమునకు పూర్వము మౌర్యచక్రవర్తులకాలమందే, ఉత్తరదేశమునుండి పెక్కుమంది దక్షిణమునకు వలసలువచ్చినట్లును, మౌర్యచక్రవర్తుల సైన్యములు, దక్షిణమునకే తెంచి, తమిళరాజ్యములను జయించి వశపఱచుకొనియుండినట్లును చరిత్రకారు లూహించియున్నారు. మఱియు జైన, బౌద్ధప్రచారకులు మైసూరు, కోయంబత్తూరు మొదలగు ప్రాంతములకే తెంచియుండినట్లును, వారికి దక్షిణదేశమున నాకాలమున లభించుచుండిన బంగారమున కాశపడి, వచ్చిన వర్తకమును సాగించుచుండిన మగధవర్తకులు సహాయ మొనరించుచుండినట్లును తెలియుచున్నది. ఈ కారణములవలన కోయంబత్తురుజిల్లాలో ప్రాచీనకాలమున ఆర్యసంతతివారి వలసజాడలు ఏర్పడియుండునని తలంపవచ్చును. ఈ విషయమును ప్రసిద్ధచరిత్రకారుఁడగు దామోదర ధర్మానంద కోసాంబి అను నతఁడీవిధముగఁ జెప్పియున్నాఁడు.

"Chandragupt's armies penetrated the deepsout certainly into Mysore State, which belonged to Asoka's domains without any notice of his or his fathers having campaigned there. The Vamba Moriyar of anciant Tamil poetry may refer to a Mauryan army which had virtually reached Madura before being driven back or stopped by a mountain which their Charriots could not pass..........The Mouryan empire was thus the first real, 'Universal Monarchy' over the whole country............A considerable number of Jains followed the Jain Acharya Bhadra Babu (about 300 B.C.) South words, to settle in Kanarese County. Their main support would have been the Magadha traders, who had been attracted by the gold and other produce that the Hydrabad-Mysore Country had yie-

lded since the late stonage............" [Vide An Introduction to the Study of Indian History page 195].

ఇట్లు ప్రాచీనకాలమున మైసూరు, మఱియు కోయంబత్తూరు ప్రాంతములందు కళింగాద్యుత్తర దేశీయుల వలసలేర్పడినవని తలంప వచ్చును.

"కొంగర" అనుజాతివారు అన్యప్రాంతములనుండి యిచ్చటికి [కొంగుమండలమునకు] వచ్చి స్థిరనివాసముల నేర్పఱచుకొనిరనియు, వారు తమిళులు కారనియు, అన్యులనియు, తమిళపండితులు, మఱియు తమిళచరిత్రకారులు వ్రాసియుండుట గమనింపఁదగిన విషయము. కొంగుమండలము ప్రాచీనకాలమున కళింగదేశమునందుండిన 'కొంగోడు' రాజ్యమునకు సంబంధించిన వలసరాజ్యమనెడి యూహకు, పైని జెప్పిన ఆధారములు అనుగుణముగానే యున్నవి. కావున కొంగుమండలమునకు అసలు మూలస్థానము కొంగోడుదేశమే యనుట పరమ విశ్వాసార్హముగఁ గనఁబడుచున్నది.

3. ఈరోడుపట్టణము.

కోయంబత్తూరు జిల్లాలోనిది రెండవ పెద్దపట్టణము. ఇచ్చటి ఈరోడు అనుతాలూకాకిదిముఖ్యపట్టణము, భవానియను పట్టణము దీనికుత్తరమున 16 కిలోమీటర్ల దూరముననున్నది. ఈరోడుపట్టణము కావేరీనది కుడిగట్టుననున్నది. నదికెదుటిప్రక్కన, అనఁగా సేలంజిల్లాకుఁజెందిన 'తిరుచంగోడు' అను తాలూకాయున్నది. ఈతాలూకాకు 'తిరుచంగోడు' అను ఊరే ముఖ్యపట్టణము. గత శతాబ్దిలో సేలంజిల్లా ఏర్పడుటకుముందు తిరుచెంగోడు తాలూకా మఱియు దాని పరిసరములలోనుండు సేలంజిల్లాకు చెందిన మఱికొన్ని తాలూకాలు కొంగుమండలములో నంతర్భాగములుగ నుండెను. సేలంజిల్లాకు చెందిన తిరుచెంగోడుతాలూకా మఱియు కోయంబత్తూరు జిల్లాకుఁజెందిన ఈరోడుతాలూకా ఈరెండుతాలూకాలుండు ప్రదేశమునకు ప్రాచీనకాలమున 'ఆగడు'నాడు అనుపేరుండినటులు తెలియుచున్నది. (సశేషము)

గ్రంథస్వీకారము—సమీక్ష

శ్రీ బండారు తమ్మయ్య.

1. శ్రీ సత్యసాయీశ్వరకృతి తరంగిణి ప్రథమ ప్రవాహము:- క్రౌను, పుటలు 76. వెల రు 2-0-0. కర్త:-శ్రీ ఉప్పాడ రాజారావు గారు ఎం. ఏ., ఆంధ్రోపన్యాసకులు. శ్రీ వేంకటేశ్వర కళాశాల న్యూఢిల్లీ ప్రాప్తిస్థానము. ప్రశాంతినిలయాధిపతి ప్రశాంతి నిలయము పోస్టు అనంతపురము జిల్లా ఆంధ్రప్రదేశ్.

ఆంధ్ర దేశమున, అనంతపురముజిల్లా, పుట్టపర్తి యనుగ్రామమున వెలసిన శ్రీ సత్యసాయిబాబాగారు నేఁటి ప్రసిద్ధమహాత్ములలో నొకరు. ఆధ్యాత్మిక శక్తిసంపన్నులగు వీరు ప్రత్యక్షముగఁ బ్రకటించు మహిమాదికములు ప్రజలను మిక్కిలి యాకర్షించుచున్నవి. అందుచేఁ నేఁడు పుట్టపర్తి యొక యాత్రాస్థలముగఁ బరిణమించుచున్నది. వీరు క్షత్రియవంశజులు. వీరివయస్సు నలువది వత్సరములలోపు. పుట్టవలె వీరి మూర్ధముపయి వెలయు శిరోజములు చూపఱులకాకర్షణీయముగ నుండును. కీర్తిశేషులు షిర్డిసాయిబాబా మహాత్ముల యంశము వీరి యందు నెలకొనియున్నదని ప్రజల విశ్వాసము. అందువలననే వీరిని పుట్టపర్తి సాయిబాబాయని వ్యవహరించుచున్నారు. ప్రస్తుతకృతి తరంగిణిలోని ప్రథమప్రవాహము వీరి జీవితవిశేషములగుఱించి మహిమాదికములగుఱించి బాబాగారిభక్తులు శ్రీ ఉప్పాడ రాజారావుగారు వెలయించినది. రాజారావుగారింతకుముందు కాకినాడలో పిఠాపురము మహారాజావారి కళాశాలలో నాంధ్రోపాధ్యాయులుగానుండి ప్రస్తుతము న్యూఢిల్లీలో శ్రీ వేంకటేశ్వర కళాశాలలోఁ బనిచేయుచున్నారు. కాకినాడలోనున్నప్పుడు వీరు రచించి ప్రకటించిన "మధూదయము" అను ప్రౌఢకావ్యము వలననే వీరి కవితాశక్తియుక్తులు లోకమునకు వెల్లడియైయున్నవి. ప్రస్తుతకృతిలోఁ గవిగారి పదసహస్త

ములనుండి సాయిబాబాగారి స్తుతితరంగిణి వివిధరూపములఁ వెల్లివిరిసి ప్రవహించినది. శ్రీ సత్యసాయీశ్వరోదాహరణము, సంపూర్ణ తారావళి, దండకము, ముక్తకము, ద్వికము, త్రికము, పంచరత్నములు, వారణమాల, రత్నమాల, భాస్కరమాల, అర్ధచంద్రికలు, చంద్రహారము, తారహారము, మధ్యాక్కరలు, త్రింశత్సంస్తుతి అను పదియేను అంతర్భాగముల నామములే కృతిస్వరూపమును వివరింపఁగలవు. సాయీశ్వరభక్తులకెల్లరకిది యవశ్యపఠనీయము. హర్షోత్పత్తిప్రదాయకము మచ్చునకుఁ గొన్ని యుదాహరణములు.

(1) ఉదాహరణ కృతియందలి సాత్వవిభక్తికపద్యము.

శా. నీవీశుండవు, నిన్నుభక్తిఁగొలుతున్. నీచేఁ గృతార్థుండ, నీ
కై వాంఛింతుమనంగ నీవలన సౌఖ్యాభోగముల్ గందు నీ
కే విజ్ఞాపనమాచరింతుఁ దవులం బేసారనీయందు, నో
శ్రీవత్సాంకిత శంఖచక్రధర శౌరీ! సత్యసాయీశ్వరా!

(2) ముక్తకమునుండి

ఆ. వె. షిర్డిసాయిబాబ శేషాంశ సంభవ?
స్వర్ధునీప్రవాహ సదృశభాష!
సార్థకాభిధాన! సర్వజ్ఞ! సర్వేశ!
సత్యమున్ స్తుతింతు సత్యశాయి.

(3) త్రింశత్సంస్తుతినుండి

మ. రవివంశంబున నుద్భవించితివి భార్గాచారీతి సమ్మేళనం
చిపురెత్తన్ బహుళాకృతుల్ వెలయ నావిర్భూతి నందించుచున్
దవులం బెంతయుఁగూర్చుచున్ దయనునధ్యాత్మంబు నీవౌచు ని
ష్యావనీభారముఁ బాపఁ బొల్పడితె దేవా! సత్యసాయీశ్వరా!

(2) నావాఙ్మయమిత్రులు. ఆధునిక ఆంధ్రరచయితల జీవిత చరిత్రలు. రేఖాచిత్రములు-డెమ్మీ.పుటలు 344. వెల రు 8-0-0 లు

రచయిత శ్రీ ఓనుమళ్ల కామేశ్వరరావుగారు, బి. ఏ., బి.ఇడి. 55/6 చావడివీధి, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్. ప్రతులకు గ్రంథకర్తకే వ్రాయుఁదగును.

శ్రీ కామేశ్వరరావుగారు కీ॥ శే॥ శ్రీ ఓనుమళ్ల అచ్యుతరావుపంతులుగారి ప్రథమపుత్రులు తండ్రికొడుకులిరువురు సుప్రసిద్ధ రచయితలయి యాంధ్రవాఙ్మయరంగమున విశేషగౌరవస్థానమును బడసినవారు. కామేశ్వరరావుగారికి వ్యావహారిక భాషలో రచన సాగించుట పరిపాటి. ఈ రచనమయినను విశృంఖలముగ నుండక వారేర్పఱచికొన్న కొన్ని నియమములకు లోనయి యుండును. కొంతకాలము క్రిందట వీరు "వాడుక భాష,రచనకుఁ కొన్ని నియమాలు" అను గ్రంథముకూడ వ్రాసి ప్రకటించినట్లు తెలియుచున్నది. భాషాకాఠిన్యము లేక రచన చదువరులకు చాల సుగమముగనుండును. ఈ గ్రంథము ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీవారి గ్రాంటును పొందినది. రచయిత మిత్రులు శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులుగారు (రిటైర్డు హైకోర్టు న్యాయమూర్తులు) రచించిన 4 పుటల పీఠిక, గ్రంథమునకు ముఖాలంకారముగ నున్నది. అటుతరువాత "నామాట" యను పేరితో 4 పుటలు రచయిత విజ్ఞప్తియున్నది.

కేవలము భాషాభిమానులయి ప్రతిఫలాపేక్ష యేమియు వాంఛింపక నిస్స్వార్థ సారస్వతసేవ గావించిన కవిపండితుల రచయితల,జీవితములిందుఁ గలవు. కీ॥ శే॥ 1846 లో జనించిన గుంటూరు వీరభద్రశాస్త్రిగారు మొదలుకొని 1894 లో జనించిన సింగళి లక్ష్మీకాంతముగారివఱకు నించుమించుగ నొక యర్ధశతాబ్దికాలములో సేవగావించిన, కావించుచున్న, ప్రఖ్యాత రచయితలు 102 మంది జీవితములిందుఁ గలవు. వీరందఱు నేదోవిధముగ రచయితకుఁ బరిచితులయిన మిత్రవర్గములోనివారే. అందుచేతనే గ్రంథమునకు 'నా వాఙ్మయమిత్రులు'

అను పేరిడినారు. గిడుగు వేంకట రామమూర్తిగారిని చేర్చియు వారి కుమారులు సీతాపతిగారి నిందుఁ జేర్పకుండుట యొక లోపమేమో యని తలంతుము.

ఈసమీక్షాకారుఁడుకూడ 87వ నెంబరుగ నిందుఁ జేరియున్నాఁడు. తమకు స్వయముగఁ బరిచితములయిన యీ యా వాఙ్మయసేవకుల జీవితవిశేషములను వివరించుటయేగాక, రచయిత విశేషపరిశ్రమతో తమకెఱుఁగరాని వారిసంగ్రహ జీవితచరిత్రములనుగూడ సేకరించి యదు గునఁ జేర్చియున్నారు. గ్రంథమునఁ జేరనివారు పెక్కురు గలరనుట నిక్కువము. ఈవిషయమున రచయిత వాక్యమునే యుదాహరింతుము. "ఈగ్రంథములో చేరని మిత్రులెందఱో ఉన్నారు. వారిని మరొక సంపుటములో చేర్చేటందుకు ప్రయత్నిస్తాను". వీరి యీకోరిక త్వరలోనే సిద్ధించుటకుఁ బరమేశ్వరుఁ డనుగ్రహించుఁగాక! పీఠికాకర్తలు శ్రీ గోవిందాచార్యులుగారు పీఠిక చివరనులిఖించిన "చరిత్రకారుని దృక్పథమున భావిసంతతికి నేటి కవుల జీవితము యొక దర్పణముగా ప్రసాదింపబడినది. ఇవి సమకాలిక జీవిత దరణమనుట నిశ్చయము. ఆంధ్రలోకమునకే, చరిత్రాత్మక గ్రంథరాజమును ప్రసాదించిన మిత్రులు, శ్రీ కామేశ్వరరావుగాలు ధన్యులు. ఈగ్రంథము ఆంధ్రభాష జీవించినంత కాలము నిత్యసత్యజీవియై వెలుఁగొందగలదు. ఈ గ్రంథకర్త చిరంజీవి కాగలఁడు. విజయవంతముగ గ్రంథమును వ్రాసినమిత్రులు శ్రీ కామేశ్వరరావుగారికి నా హృదయపూర్వక అభివందనములు." అనువాక్యములను మేముగూడ నామోదించి యనువదించుచున్నాము.

[స శేషము]

ఆంధ్రసాహిత్య పరిషత్తు

అధ్యక్షులు

విమర్శకాగ్రేసర, ఐతిహాసిక సమ్రాట్టు

శ్రీ బండారు తమ్మయ్య

ప్రధాన కార్యదర్శి, కోశాధికారి

అభినవభోజ

శ్రీ దంటు భాస్కరరావు

సహాయ కార్యదర్శి

శ్రీ దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి

కార్యనిర్వాహక వర్గ సభ్యులు

1. శ్రీ కోశా శివనాథశాస్త్రి
2. శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి (బాలవ్యాస)
3. శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి (వ్యాకరణ విద్యాప్రవీణ, భాషాప్రవీణ)
4. శ్రీ కాకరపర్తి కృష్ణశాస్త్రి (కవిమూర్ధన్య, ప్రౌఢకవిచంద్ర)
5. శ్రీ కుందూరి ఈశ్వరదత్తు
6. శ్రీ జయంతి బుచ్చిరామశర్మ
7. శ్రీ చిరువోలు కోటేశ్వరరావు
8. శ్రీ దామెర రాజగోపాలరావు, బి. ఏ.
9. శ్రీ వేదుల రామచంద్రకీర్తి, ఎమ్. ఏ. (ఆనర్సు)
10. శ్రీ ఓలేటి సుబ్బరాయశాస్త్రి (ఉభయభాషాప్రవీణ)
11. శ్రీ కావలి శ్రీరామమూర్తి, బి. ఏ. బి. ఎల్.

పత్రికా సంపాదకుడు

శ్రీ కుందూరి ఈశ్వరదత్తు

ఆంధ్ర సాహిత్య పరిషత్ప్రచురణములు

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

5 వ సంపుటము	రు. 15—00
6 వ సంపుటము	15—00
7 వ సంపుటము	15—00

1—4 సంపుటములు పునర్ముద్రితములు గావింపబడనున్నవి.
ప్రతియొక్కటికి వెల రు 15 లు

కవిజనాశ్రయము

వేములవాడ భీమకవి విరచితము.

పెక్కుపాఠభేదములతోఁ గూడిన వెనుకటి విషయ మంతయుఁ గలిగి తిరిగి తృతీయముద్రిత పీఠికతో ముద్రితమైనది. వెల రు 1—50

మాధ్యమిక కారికలు

బౌద్ధాచార్య నాగార్జున ప్రణీతము. కొల్లూరు సోమశేఖర శాస్త్రి విరచిత సుబోధినీవ్యాఖ్యాసహితము మూల్యము రు. 2—50

ఆంధ్రసాహిత్యపరిషత్తు,
కాకినాడ.

Printed by J. Gopalam, B. A. L. T., at Republic Press, Kakinada
Edited by K. ISWARADUTT
Published by Andhra Sahitya Parishat, Kakinada.